నవతెలంగాణ 1
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
సోమవారం | డిసెంబర్ 16, 2024 | www.navatelangana.com

బాధిత కుటుంబానికి మెపా రాష్ట్ర కమిటీ పరామర్శ



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కంఠాత్మకూరు గ్రామానికి చెందిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజు తల్లి ఉపేంద్ర ముదిరాజ్ ఇటీవల పరమపదించారు. విషయం తెలుసుకున్న మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదివారం పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి, ఉపేంద్ర ముదిరాజ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్‌లకు ఎల్లప్పుడూ అండదండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజం ముదిరాజ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్ ముదిరాజ్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్ ముదిరాజ్, రావుల కిరణ్‌ముదిరాజ్ , బండి సారంగపాణి ముదిరాజ్, పులి ప్రభాకర్, పులి రాజేష్, బుస్స మల్లేశంతో పాటు ముదిరాజ్ కుల బంధువులు పాల్గొన్నారు.



జీపీ సిబ్బందికి లేబర్ యాక్ట్ ప్రకారం వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-శాయంపేట

గ్రామపంచాయతీ కార్యాలయాలలో పని చేస్తున్న మల్టీపర్పస్ సిబ్బందికి లేబర్ యాక్ట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని జీపీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పెంబర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జీపీ ఉద్యోగుల సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచాలని, కేటగిరీల ప్రకారం గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న చలో అసెంబ్లీ మహాధర్నాకు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిపి ఉద్యోగులు మల్లేశం, రమేష్, యాకయ్య, చేరాలు, రవి పాల్గొన్నారు.



మెపా నాయకుల పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మాందారిపేట గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కుక్కల మహేష్ తండ్రి మొండయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. ఆదివారం ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్, కిరణ్ సందర్శించి మొండయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మాందారిపేట గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కుక్కల మహేష్ తండ్రి మొండయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. ఆదివారం బీజేపీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశీధర్‌రెడ్డి సందర్శించి మొండయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట జిల్లా నాయకులు రాయరాకుల మొగిలి, నరహరి శెట్టి రామకృష్ణ, బాసాని విద్యాసాగర్, సుమన్, రాకేష్‌రెడ్డి పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కమలాపూర్

మండలంలోని పంగిడిపల్లికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి మండల ప్రధాన కార్యదర్శి తిప్పారపు సుధాకర్ భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్‌రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్‌రావు, హింగే భాస్కర్, రైతులు బాపూరావు, శ్రీనివాసరావు, దయాకర్, వీరన్న పాల్గొన్నారు.



దేవాదుల ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

అసంపూర్తిగా ఉన్న దేవాదుల ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కర్రే బిక్షపతి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం మండల కౌన్సిల్ సమావేశం మరిపెల్లి తిరుమల అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు ద్వారా కాలువలు అసంపూర్తిగా ఉండడం వల్ల, ఆయకట్టునీరు అందక రైతాంగం నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో నిధులు కేటాయించే విధంగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు రాములు, జిల్లా కౌన్సిల్ సభ్యులు మర్రి శ్రీనివాస్, వెంకటరమణ, శనగరపు రాజకుమార్, నిమ్మల మనోహర్, తండ ముండయ్య, బొంత మల్లన్న, గడ్డం రాజనర్స్, ఆరేపల్లి చంద్రమౌళి, వేముల కుమారస్వామి, అశోక్‌రావు, జూపాక రవి, పోచన్న, తదితరులు పాల్గొన్నారు.

మధుయాష్కిగౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ వైస్ చైర్మన్ మధుయాష్కి గౌడ్ నివాసంలో ఆదివానం ఆయన జన్మదిన సంద ర్భంగా 47వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా విజయ్‌కుమార్ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో మధుయాష్కి కృషి మరువలేనిదని కొనియాడారు.

భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



మతోన్మాద శక్తుల నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా రెండో మహాసభలు ఆదివారంముగిశాయి. ఈ సమావేశానికి హాజరైన నాగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్పు వేయడం కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని, ఆ ప్రయత్నాలను ప్రజలు అడ్డుకోవాలని కోరారు. ఒకే దేశం ఒకే ఎన్నిక ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని, పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టడం కోసం బిజెపి ప్రయత్నం చేస్తుందన్నారు. దీన్ని వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో గడిచిన పదేండ్లలో మైనార్టీలపై పెద్ద ఎత్తున దాడులు హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, తినే తిండి, కట్టుకునే బట్ట కూడా తను చెప్పిన విధంగానే ఉండాలని మతోన్మాదశక్తులు దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కట్టబెడుతూ ప్రజాసంపదను లూటీ చేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) పోరాటాలు చేస్తుందని, ప్రజలు కూడా ఆ రకంగా తిరుగుబాటు చేయాలని కోరారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాల సవరణ చేసి కనీస వేతనాలు పని భద్రతా లేకుండా చేస్తున్నారని, నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులకు గిట్టుబాటు ధర స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని నాగయ్య డిమాండ్ చేశారు. ఈ మహాసభల్లో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గాదె ప్రభాకర్‌రెడ్డి, సారంపల్లి వాసుదేవరెడ్డి, బొట్ల చక్రపాణి, రాగుల రమేష్, గుమ్మడిరాజుల రాములు, ఎం చుక్కయ్య వాంకుడోతు వీరన్న గొడుగు వెంకట్, పుల్లా అశోక్, ఎల్ దీపసుచందర్, డి తిరుపతి పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సేవలు ప్రశంసనీయం

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

రెడ్‌క్రాస్ కార్యకలాపాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-నయీంనగర్



హనుమకొండ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రాంగణంలో, రెడ్‌క్రాస్ కార్యకలాపాల భవన నిర్మాణానికి ఆదివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై శిలాఫలకం ఆవిష్కరించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదాన సేవలతో పాటు రాష్ట్రంలో తొలి స్థానంలో నిలుస్తున్న రెడ్‌క్రాస్ సేవలను ప్రశంసించారు. తలసేమియా పిల్లలకు పింఛన్లు అందేలా ముఖ్యమంత్రితో చర్చిస్తానని హామీ ఇచ్చారు. మేయర్ సుధారాణి మాట్లాడుతూ రెడ్‌క్రాస్ అభివృద్ధి కోసం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని 'రెడ్‌క్రాస్ రోడ్'గా నామకరణం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. రెడ్‌క్రాస్ అభ్యున్నతికి ప్రభుత్వానికి అవసరమైన సూచనలు పంపిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ శ్రీనివాస్‌రావు ద్వారా బన్ను ఆరోగ్యదా సేవ సొసైటీ ఫౌండర్ డాక్టర్ వీరమల్ల చరణ్‌జిత్‌రెడ్డి ఉచితంగా అందించిన 10అత్యాధునిక (అమెరికా) బెడ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం తలసేమియా పిల్లలతో మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రెడ్ క్రాస్ సిబ్బందికి నివాస స్థలాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్, కార్పొరేటర్ గుజ్జుల వసంత, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ శ్రీనివాస్‌రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, డాక్టర్ మాగంటి శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, డాక్టర్ హెచ్ సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ, బిళ్ల రమణారెడ్డి, జీవితకాల సభ్యులు, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

మొదటి రోజు గ్రూపు-2 పరీక్షలు ప్రశాంతం

పరీక్షా కేంద్రాల్లో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-సుబేదారి



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ హనుమకొండ జిల్లాలో ఆదివారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదదేవి ఆదివారం వరంగల్ పబ్లిక్ స్కూల్, మాస్టర్ జి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గల పరీక్షల కేంద్రాలను సందర్శించారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు (ఓఎంఆర్) పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని, సిబ్బంది అంతా పరీక్షలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పరీక్షకు హనుమకొండ జిల్లాలో మొత్తం 33006మంది అభ్యర్థులకు గాను 16312మంది హాజరు కాగా 16694 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

సహారా బాధితులకు అండగా ఉంటాం

పేమెంట్స్ వచ్చేవరకు పోరాడుతాం

సహారా బాధితుల సంఘం జాతీయ అధ్యక్షురాలు పూజిత మిశ్రా

నవతెలంగాణ-భీమదేవరపల్లి



సహారా బాధితులకు అండగా ఉంటూ ప్రతి పేమెంట్ వచ్చేవరకు పోరాడుతానని అఖిలభారత సహారా బాధితుల సంఘం ఐక్యవేదిక జాతీయ అధ్యక్షురాలు పూజితమిశ్రా అన్నారు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో సహారా బాధితుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 13కోట్ల ఖాతాదారులకు రూ.86లక్షల కోట్ల పేమెంట్స్ రావాలన్నారు. సహారాలో దాచుకున్న డబ్బు మెచ్యూరిటీ తేదీ దాటిన ఖాతాదారులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. 2012లో సుప్రీంకోర్టు 15శాతం వడ్డీతో ఖాతాదారులకు ఇవ్వాలని చెబితే ఇవ్వకుండా యాజమాన్యం దాటవేస్తుందన్నారు. బాండ్లమీద బాండ్లను మార్చుతున్నారే తప్ప సహారా డబ్బులు ఇవ్వడం లేదన్నారు. పేదలు వృద్ధులు, వికలాంగులు దాచుకున్న డబ్బుపై కేంద్ర ప్రభుత్వం ఇప్పించకుండా ద్వంద్వ వైఖరిని అవలంబిస్తుందన్నారు.తూతూ మంత్రంగా చిన్న అమౌంట్లను ఇస్తూ చేతులు దులుపుకునే ప్రయత్నం సహారా చేస్తుందని మండిపడ్డారు. ప్రజల డబ్బులు ఇప్పించడం కోసం దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తూ బాధితుల మద్దతు పొందుతున్నామని అన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ దేశవ్యాప్తంగా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహారా బాధితుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలయ్య, ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి, కార్యదర్శి నరేష్, నాయకులు రవీందర్‌గౌడ్, బాలరాజు, సునీత, అరుణ, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రేవూరికి మంత్రి పదవి ఇవ్వాలి

పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్

నవతెలంగాణ-ఆత్మకూరు




పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఆదివారం రవీందర్ ఆధ్వర్యంలో ఒగ్లాపూర్ షరీఫ్ దర్గాలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి మంత్రి పదవి రావాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సీనియర్ నాయకుడు, వివాదరహితుడు, అభివృద్ధి ప్రదాత పరకాల ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి అని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, సీఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి మంత్రి పదవి అవకాశం కల్పించాలని రవీందర్ కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సన్నీ, నవీన్‌గౌడ్, మహమ్మద్ ఖలీమ్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆకృతి అవెన్యూ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

నూతన అధ్యక్షులుగా తిరువరంగం ప్రభాకర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఆకృతి అవెన్యూ అపార్ట్మెంట్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం హనుమకొండ హంటర్‌రోడ్ శాయంపేటలో ఆదివారం అపార్ట్మెంట్ మీటింగ్ హాల్లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గత రెండు సంవత్సరాల నుండి రిపోర్టును ఆర్థిక లావాదేవీలను ప్రధాన కార్యదర్శి కోశాధికారి తమ నివేదికలో సమర్పించినారు సభ్యులు చర్చించి ఆమోదించారు. తదనంతరం ఆకృతి అవెన్యూ అపార్ట్మెంట్ 2025-2027 నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ప్రొఫెసర్ శ్రీనివాస్, పరీక్షలకులుగా డింగిరి మధు వ్యవహరించారు. ఆకతిఅవెన్యూ అపార్ట్మెంట్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తిరువరంగం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి సంపత్‌రావు, కోశాధికారి శ్యాంసుందర్, జాయింట్ సెక్రెటరీ శ్రీధర్, కార్యవర్గ సభ్యులు మధుసూదన్, శ్రీనివాస్ యాకయ్య రవీందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి కిషన్‌రావుతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.



సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఆదివారం హనుమకొండ డీసీసీ భవన్‌లో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ఓర్వలేకే కేటీఆర్ విమర్శలు

జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి

నవతెలంగాణ-హన్మకొండచౌరస్తా



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ విమర్శలు చేస్తున్నారని, కళ్లు ఉండి చూడలేని కబోది కేటీఆర్ అని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఏడాది పాలనలో విజయవంతంగా ముందుకెళుతుంటే ఓర్వలేక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీకి లేఖ రాశాడని ఆయన విమర్శించారు. అబద్దాలతోఅందరినీ తప్పుదోవ పట్టించడం కేటీఆర్ అలవాటని ఆయన అన్నారు. రాష్ట్ర సంక్షేమం మరిచి, రాద్ధాంతం చేయడం తగదని హెచ్చరించారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల గురించి కేటీఆర్ మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు.



సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

డీటీఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం జిల్లా అధ్యక్షులు ఏ. గోవిందరావు అధ్యక్షతన డిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు.ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి హాజరై మాట్లాడుతూ పది రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం ప్రజాస్వామ్యబద్ధంగా సమ్మె చేస్తున్నప్పటికీ పట్టించుకోవడంలేదని, వెంటనే ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎంఆర్‌సిలో పని చేస్తున్న సీఆర్పీలకు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లకు కూడా మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు, డీఏలు విడుదల చేయాలని, పిఆర్‌సి అమలుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు కూడా గురుకులాల్లో అందిస్తున్న విధంగా పౌష్టికాహారం, నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని కోరారు. ఏండ్ల తరబడి పేరుకుపోయిన ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతేక చొరవ చూపించాలని కోరారు. కార్యక్రమం జిల్లా ప్రధాన కార్యదర్శి కే యాకయ్య, ఉపాధ్యక్షులు రవీందర్, ఎం నరసింహులు, కార్యదర్శి కే.కొమ్మయ్య, వి. సదానందం, రాష్ట్ర కౌన్సిలర్లు ఆర్.రాంరెడ్డి,బి.జాన్,కె.రమేష్, కిషన్ పాల్గొన్నారు.

సర్వశిక్ష అభియాన్ దీక్షకు టీయుటీఎఫ్ మద్దతు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తమ సమస్యల పరిష్కారం కోరుతూ సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న దీక్షలకు టీయుటీఎఫ్ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్టు టీయుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు ప్రకటించారు. ఆదివారం హనుమకొండ జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఆర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల ముందు సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చిందని, ఆ హామీ మేరకు రెగ్యులర్ ఉద్యోగులుగా మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీయుటీఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్, రాష్ట్ర కార్యదర్శి సంధినేని వెంకటేశ్వరరావు, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర బిక్షపతి, వరంగల్ జిల్లా పూర్వ అధ్యక్షులు వర్దెల్లి సతీష్‌కుమార్, రఘు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

2

వరంగల్

సోమవారం డిసెంబర్ 16, 2024



త్రినగరి 12వ ఐక్య మెగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఫాతిమా చర్చ్ ఆవరణలో ఆంథోనీ వారి పుణ్య కళా క్షేత్రంలో క్యాథలిక్, టి సిఎఫ్, ప్రొటెస్టెంట్ సంఘాలు సంయుక్తంగా 12వ యునైటెడ్ మెగా క్రిస్టమస్ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా వేడుకల చైర్మెన్ బిషప్ డేనియల్ కళ్యానపు, వరంగల్ క్యాథలిక్ బిషప్, కో చైర్మన్ డాక్టర్ ఉడుమల బాల, వైస్ చైర్మన్ బిషప్జాన్ మార్కండేయ, బిషప్ దామెర ఐజాక్, బిషప్ జాన్ మార్క్, వేడుకల జర్నల్ కన్వీనర్ ఫాదర్ తాటికొండ జోసెఫ్, ఫాదర్ కాసు మర్రెడ్డి, పాస్టర్ బొజ్జా క్రిస్టోఫర్, కో ఆర్డినేటర్ జాన్ బన్నీ, సిఆర్ఐ వైస్ ప్రెసిడెంట్ సిస్టర్ కల్పన, ఫాతిమా చర్చ్ ప్రెసిడెంట్ బొక్కా దయాసాగర్, వరంగల్ డయసీస్ ఉమెన్ కమీషన్ ప్రెసిడెంట్ సెలీనా,అరుణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిషప్ ఉడుమలా బాల, బిషప్ డేనియల్ కళ్యాణపు క్రిస్టమస్ సందేశం ఇచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు.



వేది వైదిక్ జ్యోతిష్య వాస్తు అవార్డులు

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి పట్టణ కేంద్రానికి చెందిన ఆకోజు రామ్మోహనాచార్యులు, మండలంలోని చింతనెక్కొండకు చెందిన మియాపురపు గురుబ్రహ్మాచార్యులు వైది వైదిక్ జ్యోతిష్య వాస్తు ఆస్ట్రాలజీ అవార్డు అందుకున్నారు. ఇంటర్నేషనల్ జ్యోతిష్య వాస్తు సదస్సు ఆధ్యాత్మిక మూడో ఇంటర్నేషనల్ జ్యోతిష్య అవార్డుల సమావేశం తమిళనాడు రాష్ట్రం పాండిచ్చేరీలో నిర్వహించగా ఆకోజు రామ్మోహనాచార్యులు వైదిక జ్యోతిష్య వాస్తు ఆస్ట్రాలజీ అవార్డు, చింతనెక్కొండకు చెందిన మియాపురపు గురు బ్రహ్మాచార్యులుకు పాల్గొని అవార్డులను అందుకున్నారు.ఈ సందర్భంగా స్థానికులు ఇరువురిని అభినందించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ వైదిక జ్యోతిష్య వాస్తు ఆస్ట్రాలజీ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు.



జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షున్ని కలిసిన నాయకులు

నవతెలంగాణ-సంగెం

ఇటీవల యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పోటీ చేసి అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించిన కెఆర్ దిలీప్‌ను ఆదివారం హన్మకొండలోని ఆయన నివాసంలో కాంగ్రెస్ యూత్ నాయకులు కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అచ్చ వర్ష, సంగెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుగులోత్ రమేష్‌నాయక్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు గుండేటి శ్రీకర్, ఆగపాటి రామకృష్ణ, మండల జనరల్ సెక్రటరీ కందికొండ సన్నీ, కత్తి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్ రెడ్డితోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం

నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోనే సాధ్యం అవుతుందని దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో డిఎన్ఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కంజర్ల సమ్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ముఖ్య అతిథిగా కుమార స్వామి పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు కట్టుబడి ఉందని స్వయంగా ప్రకటించడం ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ సభలు సమావేశాలు పెట్టిన కాంగ్రెస్ పార్టీలోని కొంతమంది నాయకులకు చెంపపెట్టు అని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలు సీఎం రేవంత్‌రెడ్డి ఏడాది పాలనలోనే పరిష్కారం దిశగా సాగుతున్నాయన్నారు. ఈ ఘనత కేవలం సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కుల గణన,ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ అనుకూలంగా ప్రకటన చేయడం సంతోషకరమని అన్నారు.

బూత్ స్థాయి కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వర్ధన్నపేట

మండలంలోని ఇల్లంద గ్రామంలోని బూత్ 219 ప్రస్తుతం 222 మారిన సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఆదివారం బిజెపి మండల అధ్యక్షులు రాయపురం కుమారస్వామి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు అధ్యక్షులుగా వేల్పుల కార్తీక్, వర్ధన్నపేట మండల సంయోజక్ జిల్లా ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం భూత అధ్యక్షులకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాంపల్లి యాకయ్య వర్ధన్నపేట మండల ఎన్నికల ఇన్చార్జి ఆకోజు సాంబయ్య, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కష్ణమూర్తి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కర్ర సోమిరెడ్డి, మల్లెపాక దూడయ్య, జోగుల సంపత్ తదితరులు ప్లాల్గన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆత్మకూర్

మండలంలోని నీరుకుళ్ల జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో 2003-24 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం గ్రామంలోని చెన్నకేశవ దేవాలయ ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులు బాల్య స్మృతులను నెమరు వేసుకున్నారు. 20 ఏండ్ల తరువాత కలుసుకోవడంతో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు, సమ్మయ్య, బ్రహ్మయ్య, సిద్ధి రాజయ్య, లక్ష్మయ్య, వెంకన్న, నిర్మలాదేవి, మాధురిదేవిని పూర్వ విద్యార్థులు పూల గుచ్ఛాలు ఇచ్చి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆర్గనైజర్లుగా అర్షం రాజ్‌కుమార్, పత్తిపాక చంద్ర శేఖర్, నరేష్, సిహెచ్ రాజు, న్యాతని రాజు, మహేందర్, రాధిక వ్యవహరించారు. ఈ కార్యక్రంలో విద్యార్థులు చంద్రమౌళి, రాజిరెడ్డి, మధు రాజేష్‌కన్నా, అనిల్ శ్రీకాంత్ నవత, మమత, శిరీష, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు

నవతెలంగాణ-నర్సంపేట



నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం మినీ స్టేడియం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వాకర్స్ సభ్యులు ఆరోగ్యవంతంగా ఉండాలని ప్రతి రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం, వాకింగ్ చేయాలన్నారు. నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెల్త్ ఆసిస్టెంట్ గోళి దామోదర్ రెడ్డి, గోడిశాల భాస్కర్, మునిగాల రవిచందర్ రెడ్డి, వీరబోయిన శ్రావన్ కుమార్, మేడ రాము,పాలడుగు రవి పర్యవేక్షణలో ఉచిత వైద్య పరీక్షలు (బీపీ షుగర్) చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆడెపు సదానందం, బానోత్ శ్యాంసింగ్, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ కోశాధికారి,సంకినేని కష్ణ,బిక్కు నాయక్,రవీందర్,శంకర్ లాల్, కోదాటి మోహన్, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షా కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ఆదివారం ప్రారంభమైన గ్రూప్-2 మొదటి, రెండవ పేపర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.టిజిపిఎస్సి ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్-2 పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. వరంగల్లోని రెడ్డిపాలెం ఇంఫాన్ట్ జీసస్ పాఠశాలలో నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.పరీక్ష నిర్వహణ గదులను, వైద్య ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు.పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు పరిశీలించారు. పరీక్ష సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పరీక్ష కేంద్రాలకు అనుమతించాలన్నారు. ఆదేవిధంగా టీటీడీ కళ్యాణ మంటపం పక్కన గల అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను పరిశీలించి పరీక్ష కేంద్రాలకు తరలించే ప్రక్రియను సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు.వరంగల్ జిల్లావ్యాప్తంగా ఆదివారం జరిగిన గ్రూప్-2 పరీక్ష మొదటి పేపర్‌కు ఉదయం



11,310 అభ్యర్థులకు గాను 5,275 మంది 46.64 శాతం హాజరు, 6,035 మంది అభ్యర్థులు గైర్హాజరు, మధ్యాహ్నం గ్రూప్-2 రెండవ పరీక్షకు 11,310 మంది అభ్యర్థులకు గాను 5,245 మంది 46.37 శాతం అభ్యర్థులు హాజరు, 6,065 అభ్యర్థులు గైర్హాజరయ్యారు. కలెక్టర్ వెంట ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్ శ్యామ్ ప్రసాద్, కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వప్రసాద్ తదితరులు ఉన్నారు.

కరెంట్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం

యేడాది అయినా పురోగతికి నోచుకోని విద్యుత్ సబ్ స్టేషన్

వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలి

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

వ్యవసాయం, గృహ అవసరాలకు లో వోల్టేజ్ సమస్య ఉత్పన్నం కాకుండా యేడాది క్రితం మంజూరు తీసుకొచ్చిన మూడు విద్యుత్ సబ్ స్టేషన్ ల పనులను వెంటనే చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే పెద్ద సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడుతూ కిందటి ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా నియోజవర్గంలో విద్యుత్ లో వోల్టేజీ ఇబ్బందులు ఎదుర్కాకుండా విద్యుత్ సబ్ స్టేషన్‌ల నిర్మాణం చేపట్టడం వల్ల వ్యవసాయ రంగానికి, గృహ అవసరాలకు సరఫరాలో ఇబ్బందులు ఎదురు



కాలేదని అన్నారు. రోజంతటికీ పెరుగుతున్న విద్యుత్ అవసరాలు, భవిష్యత్తులో మరింత పురోగతిని సాధించడానికి ముందస్తుగా నర్సంపేట మున్సిపాలిటీలోని ద్వారక పేట, నర్సంపేట రూరల్ మండలంలో గురజాల, నల్లబెల్లి మండలంలోని కొండాపూర్ ప్రాంతాలలో 33/11 కేవీ సామర్థ్యం కలిగిన మూడు సబ్ స్టేషన్ లో మంజూరు చేయించామన్నారు. సబ్‌స్టేషన్ల నిర్మాణానికి కావాల్సిన అన్ని అనుమతులను సంపూర్ణంగా తీసుకొచ్చామని తెలిపారు. కిందటి యేడాది కాంగ్రెస్ పాలనలో నిర్మాణ ప్రక్రియ పూర్తిగా నిలిచి పోయిందన్నారు. మంజూరైన సబ్ స్టేషన్‌లను కూడా పనులు చేపట్టడానికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఇక్కడ ఓట్లు కొత్తగా సాధించింది లేకపోగా మంజూరైన నిధులను వెనక్కి పంపించడం నియోజకవర్గ ప్రజలు దురదుష్టకరమన్నారు. మంజూరైన అనేక అభివృద్ధి పనులను చేపట్టడం లోనూ దృష్టి సారించకపోవడం శోచనీయమన్నారు. రైతులు రెండో పంట సాగు చేసేందుకు సిద్ధపడుతున్నారని, సరఫరా డిమాండు పెరగనున్న లో వోల్టేజీ సమస్య ఉత్పన్నం అవుతుందని, తద్వారా రైతులు పంటలను కోల్పోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించాలి

ఈ నెల 19న చలో హైదరాబాద్

జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్

నవతెలంగాణ-నెక్కొండ

గొల్లకురుమల హక్కుల సాధన కోసం డిసెంబర్19న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం(జిఎంపిఎస్) జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ గొల్లకురుమలకు పిలుపునిచ్చారు. ఆదివారం నెక్కొండలోని గెస్ట్ హౌస్లో గొల్లకురుమలకు రెండు లక్షల రూపాయల నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 19న ఇందిరా పార్క్ ముందు నిర్వహించే ధర్నాకు కరపత్రాలను జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, మండల ముఖ్య నాయకులు దేవనబోయిన వీరభద్రయ్య తదితరులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే గొల్లకురుమలకు రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని హామీనిచ్చి హామీని మరిచిందన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, తదితర సమస్యలు పరిష్కరించాలని, గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 19న ఇందిరా పార్క్ ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. రానున్న స్థానిక



ఎన్నికలలో గొల్లకురుమలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని, నియోజకవర్గంలో గొల్ల కురుమలకు భవనం కేటాయించాలని, తదితర డిమాండ్ సాధనకై డిసెంబర్ 19న ఈ ధర్నా నిర్వహిస్తున్నామని, సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తామని ప్రభుత్వంను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కమిటీ సభ్యులు కంచ ఐలయ్య, నెక్కొండ మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, బోళ్ళ భూపాల్, బండారి ఐలయ్య, బీరం రమేష్, కేశబోయిన కుమార్, రేగుల అశోక్, బండారి రాకేష్, రాపాక విజేందర్, కుక్కల రాజు పాల్గొన్నారు.

నగల వ్యాపారంలో ముకుంద జ్యువెలరీ ముందడుగు

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

ఫ్యాక్టరీ అవుట్లేట్లతో ఆకర్షించే నగలు

జ్యువెలరీ ఎండీ నరసింహారెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మారుతున్న కాలానికి అనుగుణంగా హైదరాబాద్ నగరం తర్వాత వాణిజ్య వ్యాపారులకు హనుమకొండ నగరం వేదికగా నిలవడం సంతోషంగా ఉందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ చౌరస్తాలో నూతనంగా ఏర్పటు చేసిన ముకుందా జ్యువెలరీ షోరూంను ఆయన సతీమణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వరంగల్ నగరం ఎంతో వెనుకబడిపోయిందని, అభివృద్ధికి నోచుకోలేక వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు ఆశించే విధంగా లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించి నగర అభివృద్ధికి సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.వరంగల్ నగర ప్రజలకు తమ అభిరుచులను సహకారం చేసేందుకు నూతన పారిశ్రామిక విధానంతో పాటు వాణిజ్య రంగంలో మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. దీనిలో భాగంగానే ముంకుందా జూవెలరీ హనుమకొండలో నెలకొల్పడం నిదర్శనంగా భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నగర ప్రజలకు బంగారు ఆభరణాలు నాణ్యమైన, ఆకర్షనీయమైన ఆకట్టుకునే విధంగా తక్కువ ధరకు విక్రయిస్తున్న ముంకుందా జూవెలరీ యాజమాన్యానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



ముకుందా జూవెలరీ ఎండి నరసింహారెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో మూడు, ఖమ్మం జిల్లాలో ప్రారంభించి బంగారు ఆభరణాల నాణ్యతను వివిధ రకాల డిజైన్లతో కస్టమర్లను ఆకట్టుకునేలా రూపొందించి అతి తక్కువ కాలంలో ప్రజల ఆదరాభిమానాలు పొందామని తెలిపారు. మహిళలను ఆకర్షించే నూతన డిజైన్లతో వందశాతం నాణ్యమైన బంగారు ఆభరణాలు రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. కస్టమర్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి అందుబాటులో ఉండే ధరలతోనే విక్రయిస్తున్నట్లు సూచించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని బ్రాంచ్‌లను ప్రారంభించేందుకు కస్టమర్ల మమకారం సంస్థ ప్రోత్సలంతో విస్తరింపచేస్తామని ముకుంద జూవెలరీ ఎండీ నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు భాస్కర్ రెడ్డి, నిఖితా రెడ్డి, స్థానిక కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై బీజేపీది కపట ప్రేమ

మనుస్మృతి మద్దతుదారులు బీజేపీ పాలకులు

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు

సీపీఐలో చేరిన ప్రజాసంఘాల నాయకులు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

రాజ్యాంగంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానిది కపట ప్రేమ అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ప్రజా సంఘాల ముఖ్య నాయకులు ఏదునూరి వెంకట్రాజం, జుర్రు సంపత్ కుమార్‌యాదవ్ సీపీఐలో చేరారు.ఈ సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారికి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు సీపీఐ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ దేశంలో రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి అమలు చేయడానికి పూనుకుంటున్నారని అన్నారు. బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు



అడుగడుగునా రాజ్యాంగ ధిక్కరనకు పాల్పడుతున్నారని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, లౌకికశక్తుల ఐక్యత కోసం దేశంలో సీపీఐ నిత్యం పోరాడుతుందని చెప్పారు. ప్రజాసమస్యలపై పార్టీ చేపడుతున్న పోరాటాలకు ఆకర్షితులై పలువురు సీపీఐలో చేరుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



ట్రాన్స్ జెండర్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్లకు నిరంతర మద్దతు ఇస్తుందని, వారి అభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ అన్నారు. ఆదివారం కాజీపేట ఫాతిమానగర్ బాలవికాస కేంద్రంలో ట్రాన్స్‌జెండర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో తొలిసారి 44మంది ట్రాన్స్ జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించడం, 33జిల్లాల్లో ట్రాన్సెండర్ క్లినిక్‌లను ఏర్పాటు గర్వకారణమన్నారు. నగరంలో ఆసక్తి ఉన్నవారిని పోలీస్ శాఖలో ఎంపిక చేసేందుకు పోలీసు ఉన్నతాధికారులతో చర్చలు జరుపుతామని చెప్పారు. ట్రాన్స్ జెండర్లకు పెన్షన్ సౌకర్యం, అవసరమైన సౌకర్యాలు కల్పించే అంశాన్ని అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని, వారికి ఇందిరమ్మ ఇళ్లలో, ఔట్సోర్సింగ్ ఉద్యోగాల్లో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ట్రాన్స్‌జెండర్ల ఆరాధ్య దేవత ముర్గి మాతా ఆలయ నిర్మాణం కోసం హనుమకొండ జిల్లా కలెక్టర్‌తో చర్చించి స్థలం సమకూరుస్తామని హామీ ఇచ్చారు. రేషన్ డీలర్లు, సెక్యూరిటీ గార్డులు ఇతర రంగాల్లో నియామకాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో ట్రాన్స్ జెండర్ రాష్ట్ర అడ్వైజర్ ఈవీ శ్రీనివాస్‌రావు, రాష్ట్ర అధ్యక్షురాలు ఓరుగంటి లైలా, కార్యదర్శి రంజిత, సుధా, అశ్విని, స్నేహ, రింషా, పూర్ణిమ, రాధ, రెడ్‌క్రాస్ పాలక మండలి సభ్యులు బిళ్ల రమణారెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు గజపాక రమేష్, మల్లారెడ్డి, పుట్ట రఘుపాల్‌రెడ్డి, రవి ప్రసాద్, ఏనుగుల రాంప్రసాద్ పాల్గొన్నారు.



కొత్త మెనూపై పాఠశాలలో హర్షం

నవతెలంగాణ-వర్ధన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్, గురుకులాలలో కొత్త డైట్ చార్జీలు పెంచడంతో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం మండలంలోని ఉప్పరపల్లి క్రాస్ వద్ద ఉన్న ఐనవోలు మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో మెనూచార్ట్‌ను హనుమకొండ జెడ్పీసీఈవో విద్యాలత, ఐనవోలు తహసిల్దార్ విక్రమ్ ఎంఇఓ ఆనందంలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులు తల్లిదండ్రులు కొత్త డైట్ పై సంతోషాన్ని వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సొసైటీ డైట్‌చార్జీలను పెంచడం హర్షనీయమని, మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకులం పాఠశాల ప్రిన్సిపల్ తిరునగరి శ్రీలత అన్నారు. గురుకుల విద్యార్థుల డైట్ చార్జీలు 40శాతం పెంచినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహార లోపం లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు ఎంతో సహాయపడుతుందని అని పాఠశాల ప్రిన్సిపల్, విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు.

ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన వీరమల్ల రంజిత్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ శాసనమండలి సభ్యులు, మలిదశ తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ కోదండరాం నివాసంలో శనివారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరమల్ల రంజిత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్‌రెడ్డి ప్రొఫెసర్ కోదండరాంతో ప్రభుత్వం విద్యారంగంలో తీసుకోవాల్సిన పలు అంశాలపై చర్చించినట్టు రంజిత్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



నూతన వధూవరులకు ఆశీర్వాదం

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ ఆరేపల్లి డివిఆర్ ఫంక్షన్ హాల్‌లో వివాహ కార్యక్రమానికి శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం బాబు, పర్వతగిరి మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్దన్, మాజీ ఎంపిటిసి మహమ్మద్ అలీ, మండల నాయకులు వంగాల రవీందర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పోలోజు యుగంధర్‌శర్మకు జాతీయ దైవ జ్యోతిష్య వాస్తు అవార్డు

నవతెలంగాణ-వర్ధన్నపేట



పురోహితులు, వాస్తు జ్యోతిష్యులు పోలోజు యుగంధర్ శర్మకు అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి దైవ జ్యోతిష్య వాస్తు అవార్డు-2024 దక్కింది. ఆది వారం తమిళనాడు రాష్ట్రంలోని పాండిచ్చేరిలో భారతీయ ఆధ్యాత్మిక, వైధిక జ్యోతిష్యం,వాస్తు అవైచి సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక, వాస్తు జ్యోతిష్యుల 3వ అంతర్జాతీయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో వర్ధన్నపేట పట్టణానికి చెందిన ప్రముఖ పురోహితులు,వాస్తు జ్యోతిష్యులు పోలోజు యుగంధర్ శర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పురోహితులు,వాస్తు జ్యోతిష్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పురోహితుల సంఘం అధ్యక్షులు డాక్టర్ కె కృష్ణమూర్తి చేతుల మీదుగా యుగంధర్ శర్మ జాతీయస్థాయి దైవ జ్యోతిష్య వాస్తు అవార్డు-2024ను అందుకున్నారు. అనంతరం అవార్డు గ్రహీత యుగంధర్ శర్మ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో దైవ జ్యోతిష్య వాస్తు అవార్డు దక్కడం చాలా సంతోషంగా ఉందని, ఈ అవార్డు తనపై ఆధ్యాత్మికత, వాస్తు జ్యోతిష్యంపై మరింత బాధ్యతను పెంచిందన్నారు.

గొత్తికోయలకు దుప్పట్లు స్వెటర్ల పంపిణీ



నవతెలంగాణ-ఏటూరు నాగారంఐటిడిఏ

అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న గొత్తి కోయలకు ఆదివారం సీఐ శ్రీనివాస్ ఎస్సై తాజుద్దీన్ లు దుప్పట్లను స్వెటర్లను పంపిణీ చేశారు. పీపుల్స్ హెల్పింగ్ చిల్డ్రన్స్ సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 300 దుప్పట్లు 200 స్వెటర్లు 100 మాస్కులను పేద ప్రజలకు అందించడానికి తీసుకొచ్చారు. కాగా సీఐఎస్ఐలు వాటిని గొత్తి కోయ గుడాలైన ముసలమ్మతోగు మొద్దు లతోగు చింతలపాడు గుర్రాల బావి ప్రాంతాలలో నివసిస్తున్న వారికి బహూకరించారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే పోలీసుల ద ష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వఛేద సేవా సంస్థ సభ్యులు భోగం సంతోష్ శ్రీకాంత్ ప్రసన్న అఖిల తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు జిల్లా వాసీ భూక్య వశీకర్సాయి



నవతెలంగాణ - ములుగు

ఈ నెల 16వ తేదీ(నేటి) నుంచి హైదరా బాద్‌లోని పరిసర ప్రాంతాల్లో నిర్వహించను న్న రాష్ట్రస్థాయి అండర్-14 క్రికెట్ జట్టుకు ములుగు మండలం పత్తిపల్లి గ్రామ పంచా యతీ పరిధీ కోడిశలకుంట గ్రామానికి చెందిన భూక్య సునిల్-తిరుమల కుమారుడు భూక్య వశీకర్సాయి ఎంపికయ్యారు. వరంగల్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ చాగంటి శ్రీనివాస్ ఆ ధ్వర్యంలో ఇటీవల మూడు రోజుల పాటు హన్మకొండలోని రెడ్డిపురంలోని టీవీఎస్ 'గ్రౌండ్‌లో సెలెక్టర్లు అఫ్జల్, రామకృష్ణ పర్యవేక్షణలో - ప్రతిభ ఆధారితంగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 15 మందిని సెలెక్ట్ చేశారు. ఇందులో ములుగు జిల్లా తరుపున సాధన హైస్కూల్ విద్యార్థి వశీకర్సాయి ఉండడంతో పాఠశాల కరెస్పాండెంట్ దుగ్గిరెడ్డి సురేందర్‌రెడ్డి పాటు యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపారు. కాగా, 14 విభాగంలో హైదరాబాద్‌లోని పలుప్రాంతాల్లో జరగనున్న పోటీలలో సాత్విక్ కెప్టెన్సీలో వశీకర్సాయి ఆడనున్నాడు.



ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని నాలుగు సెంటర్లలో గ్రూప్ టు పరక్షలు నిర్వహించగా ఆదివారం ఆ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. ఎస్సై రేఖ అశోక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలోని చేల్పూర్ కెటిపిపి డివిఏ పాఠశాలలో 240మందికి 123మంది పరీక్షలకు హాజరు కాగా 117మంది విద్యార్థులు పరీక్షలు రాయలేదు. జిల్లా పరిషత్ పాఠశాల లో 336 మందికి 175 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 161 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదు. గాంధీనగర్ గ్రామంలోని సిఎస్ఐ పాఠశాలలో 216 మందికి 99 మంది పరీక్షలు రాయగా 117 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదు. గణపురం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 360మందికి 172 మంది పరీక్షలు రాయగా 188 మంది విద్యార్థులు పరీక్షలు రాయలేదు. జడ్పీఎస్ఎస్ పాఠశాలలో 216 మందికి 113 పరీక్షలు రాయగా 103 మంది విద్యార్థులు పరీక్షలు కు హాజరు కాలేదు. గ్రూప్ టు పరీక్ష సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



ఇంటింటికి రాజ్యాంగం,మహనీయుల జీవిత చరిత్ర గ్రంధాలు

ఆల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు శంకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రతి ఇంటింటికీ భారత రాజ్యాంగ మహా గ్రంధాన్ని, మహనీయుల జీవిత చరిత్ర గల పుస్తకాలను ఉచితంగా అందజేయడం,మహనీయులు జయంతోత్సవాలు, వర్ధంతి వేడుకలు, పేద విద్యార్థులను ఆర్థికంగా ప్రోత్సహించడమే ఆల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 లక్ష్యమని సొసైటీ వ్యవస్థాపకులు లింగమల్ల శంకర్ తెలిపారు. ఆదివారం మండలంలోని కొయ్యూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మెరుగైన సమాజం కోసం ప్రతి ఇంటికి భారత స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గ్రామ గ్రంధాలయాలకు మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేపట్టినట్లుగా పేర్కొన్నారు. నూతన గ్రంధాలయాలు ఏర్పాటు చేయటం,పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేయడం, ఉద్యోగులను యూనిట్ చేస్తూ వారి ద్వారా పే బ్యాక్ టు ద సొసైటీ చేయించడం జరుగుతుందన్నారు. యువతకు క్రీడా పోటీలు నిర్వహించడం, విద్యార్థులకు క్విజ్ పోటీలు, వ్యాసరచన పోటీలు, ఉపాన్యాస పోటీలు నిర్వహించడం తదితనవి చేపడుతున్నామని వివరిం చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కాళేశ్వరం జోనల్ యూత్ అధ్యక్షుడు చింతల కుమార్‌యాదవ్, ఉపాధ్యక్షుడు సుధాకర్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజా కార్యక్రమాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం అనుబంధ ఆలయమైన దత్తాత్రేయ స్వామి ఆలయంలో ఆదివారం ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చక స్వాములు శ్రీ దత్త పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెంట్ బుర్రి శ్రీనివాస్ మరియు కాళేశ్వరం గ్రామస్తులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది, పాల్గొన్నారు.



ఘనంగా గోదావరి నదీ హారతి

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాలేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో ఆదివారం ప్రధాన అర్చకులు టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చక స్వాములు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానం కాళేశ్వరం నుండి మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో, గోదావరి నది వద్దకు వెళ్లి గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, దేవస్థానం సిబ్బంది, కాళేశ్వరం గ్రామస్తులు, మాజీ ధర్మకర్తలు, భక్తులు, మహిళలు, కరింనగర్ అన్నమయ్య సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమారి రాజకుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమ్మెకు ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ మాట్లాడుతూ... దాదాపు 18 సంవత్సరాల నుండి రాష్ట్రవ్యాప్తంగా 19600మంది కాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్నారని అన్నారు. 2023లో సమ్మె చేస్తున్నప్పుడు ఇచ్చిన హామీలు నేటికీ అమలు చేయలేదన్నారు. వెంటనే అందరిని రెగ్యులర్ చేసి, కనీస వేతనాలు పెంచాలని, తదితర వారి డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున నిరసనలు, ర్యాలీలు చేపడతామని అన్నారు.

నిరుపేదలకు ఎల్ఓసీ ద్వారా ప్రాణదానం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నిరుపేదలకు ఎల్ఓసి ద్వారా ప్రాణదానం చేస్తున్నాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన గడ్డం స్వామిదాసు కు రూ.2,50,000 విలువైన ఎల్వోసీ చెక్కును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



రావు అందజేశారు. స్వామిదాసు గత కొన్ని రోజులుగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా చికిత్స నిమిత్తం వారికి ప్రభుత్వం నుండి విడుదలైన చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ఎల్వోసి ద్వారా ప్రాణదానం చేస్తున్నాయని,దరఖాస్తు చేసుకున్న కొద్దిగంటల్లోనే ఎల్వోసితో చికిత్స సహాయం పొందుతున్నారన్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

రూపాయి మంజూరు లేదు... గల్లీ గల్లీన రాళ్ళ పండుగ

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రూపాయి మంజూరు లేదని, ఎమ్మెల్యే గల్లి గల్లిన రాళ్ల పండుగ నిర్వహిస్తున్నారని, ఇద్దరు మంత్రులు భూపాలపల్లికి వస్తే కనీసం రివ్యూ చేసుకునే పరిస్థితి లేదని. వట్టి చేతులతో వచ్చి, గట్టి మాటలు మాట్లాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం భూపాలపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... శనివారం రాష్ట్ర మంత్రులు ఇద్దరు భూపాలపల్లి నియోజకవర్గానికి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు రావడం సంతోషమని, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన ల మీద ఉన్న శ్రద్ధ పనుల నిర్వహణ లేదని అన్నారు. భూపాలపల్లి మారుమూల ప్రాంతంలో భవిష్యత్తు తరాలకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని అన్నారు.



పేద విద్యార్థులకు వైద్య, విద్యం అందించాలనే సంకల్పంతో మెడికల్ కళాశాల ప్రారంభించి, కావాల్సిన అవసరాల కొరకు నిధులు కేటాయించాలని, ఆరోగ్య శాఖ మంత్రి ఒక్క ప్రాంతానికి వచ్చే ముందు శాఖ పరమైన రివ్యూ చేసి లోపాలను గుర్తించి వాటిని మంజూరు చేయాలని. నేడు గత ప్రభుత్వం మంజూరు చేసిన పనులకు శిలాఫలకం వేశారని చెప్పారు. భూపాలపల్లి జిల్లా ఆస్పత్రిలో పది మంది డాక్టర్లు లేరు, సిటీ, ఎంఆర్ఐ స్కానింగ్ లేదు, వెంటిలేటర్స్ లేని వాటి మీద రివ్యూ చేసి కనీసం వాటిని మీరు మంజూరు చేయాల్సిందని. ఏదో ఆయా రామ్ గాయా రామ్ అన్నట్లు పోతా వస్తా ఉన్నారని అన్నారు. భూపాలపల్లి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే భూపాలపల్లి మెడికల్ కళాశాలలో వివిధ రాష్ట్రాల నుండి, సుదూర ప్రాంతాల నుండి వచ్చి చదువుకుంటున్న వారికి హాస్టల్ వసతి ఏర్పాటు చేయలన్నారు. భూపాలపల్లి బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షపూరిత రాజకీయం చేస్తున్నట్టుచెప్పారు. చిత్తశుద్ధి ఉంటే భూ సేకరణ చేసి భూపాలపల్లి బైపాస్ రోడ్డు పనులు ప్రారంభించాలని మంత్రి శ్రీధర్ బాబుని కోరారు. మైలారం ఫుడ్ ఇండస్ట్రీ పార్క్ వద్ద కనీస మౌలిక సదుపాయాలు కరెంట్,నీరు, రోడ్డు పనులు చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ సెగ్గం వెంకట్రాణి సిద్దు, కౌన్సిలర్లు మాడ హరీష్ రెడ్డి, మేకల రజిత, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బుర్ర రాజు, బీవీ చారి, నూనె రాజు, ముంజంపల్లి మురళి, యూత్ నాయకులు, జాగృతి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షుడిగా భద్రయ్య

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండల ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని మాజీ అధ్యక్షులు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నట్లు ఆర్ఎంపి, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ తెలిపారు. జిల్లా ప్రెసిడెంట్ కత్తి సంపత్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజ్ అతిథులుగా హాజరయ్యారు. మండల అధ్యక్షుడిగా వైనాల భద్రయ్య, ప్రధాన కార్యదర్శి గా అజయ్, కోశాధి కారిగా చందు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రవీందర్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ రాజ కుమార్, ఉపాధ్యక్షులుగా రంజిత్, సుభాష్ మీడియా కన్వీనర్ ప్రశాంత్ జే.ఏ.సీ మెంబర్‌గా రవీందర్ ప్రచార కార్యదర్శిగా శ్రీనివాస్, శ్రీకాంత్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ జేఏసి మెంబర్ తిరుపతి మండలంలోని గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

జిల్లా మంత్రులతో మాట్లాడిన ఫలితం లేదు

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలపై జిల్లా మంత్రులతో మాట్లాడిన ఫలితం లేదని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. 22 రోజులుగా భూపాలపల్లి భాస్కర్ గడ్డ వద్ద డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పట్టాల కోసం చేస్తున్న నిరసన కార్యక్రమంలో ఆదివారం ఆయన పాల్గొని వారికి సంఘీభావం తెలి పి మాట్లాడారు. 14 నెలల క్రితం కేటాయించిన ఇళ్ళు నేటికీ గృహప్రవేశాలకి నోచుకోకపోవడం దురదృష్టకరం అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టిసారించి వారికి ఇండ్ల పట్టాలను ఇవ్వాలన్నారు. వారు ఇక్కడికి వస్తే దాదాపు 6 వేల ఇంటి కిరాయి తప్పుతుందన్నారు. ప్రభుత్వ వైఖరి ఇలాగే ఉంటే పేదల పక్షాన ప్రభుత్వానికి కనువిప్పు అయ్యేలా కార్యాచరణ ఉంటుందని హెచ్చరించారు.

రిజర్వేషన్ పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ క్యాతం మహేందర్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని బిసి ఆజాద్ యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ క్యాథమ్ మహేందర్ తెలిపారు. జ యశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ వ్యవ స్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ ఆదేశాల మేరకు ఆదివారం భూపాలపల్లి జిల్లా కన్వీనర్ మహేందర్ ఏర్పాటు చేసిన ప్రైవేటు వేదికలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆది నాయకత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా ప్రకటన చేయడం జరిగిందన్నారు. కులగనణ చేసినప్పటికీ రిజర్వేషన్స్ ప్రకటించకుండా ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోందని, ఈ విషయంలో బీసీలకు అన్యాయం జరిగితే రానున్న రోజుల్లో బీసీల ఆగ్రహానికి గురి కావడం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామల హరీష్, చిలుక సమ్మయ్య ,బండి రాజు, గువ్వల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టువస్త్రాలు పంపిణీ



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయానికి తిరునహరి శశిధర్ దంపతులు ఆదివారం నూతన వస్త్రాలు సమర్పించారు. మం డల కేంద్రానికి చెందిన శశిధర్ దంపతులు హైదరాబాదులో ఉంటున్నారు. ఈ క్ర మంలో ఆలయానికి వస్త్రాలు అందించగా ఆలయ అర్చకులు నరేష్. పూజలు చే శారు. ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పరామర్శ



నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం దేవనగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు సంతోష్ తండ్రి సలుగు రాములు అనారోగ్య కారణంగా మృతిచెందాడు. ఆదివారం బాధిత కుటుంబాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ, మంత్రి సీతక్క ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, పీఎస్ఎస్ చైర్మన్ బొక్క సత్తి రెడ్డి, మాజీ ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణా రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రైతుకు సంకెళ్లు వేయడం అమానుషం

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్



నవతెలంగాణ - ములుగు

అనారోగ్యంతో ఉన్న అన్నదాత హీర్యా నాయక్ సంకెళ్లు వేసి తీసుకుపోవడం అమానుషమని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు.ఆ దివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత నెల వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఇతర అధికారులపై దాడికి సంబంధించిన కేసులో లగచర్లకి చెందిన రైతు హీర్యా నాయక్ సంగారెడ్డి జైల్‌లో రిమాండ్ ఉండగా చాతీ నొప్పి రావడంతో వైద్య పరీక్షల నిమిత్తం నిమ్స్ ఆసుపత్రికి తీసుకు వెళ్ళే క్రమంలో జైల్ అధికారులు, ఎస్కార్ట్ పోలీసు సిబ్బంది సంకెళ్లు వేసి తీసుకెళ్లడం దుర్మార్గమైన చర్య అఅన్నారు. రాష్ట్రంలో గిరిజనుల పట్ల కాంగ్రెసు ప్రభుత్వం, పోలీసుల తీరుకి అద్దం పడుతుంది అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన్నపటి నుండి గిరి జనుల మీద అనేక రకాలుగా దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్న దోషుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు,విద్యా వేత్తలు, మేధావులు తక్షణమే స్పందించి లగచర్ల ఘటనపై విచారణ జరిపించి సంభందిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

బాధిత గొర్రెల పెంపకందారుల కుటుంబాలకు జిల్లా పశువైద్యాధికారి భరోసా

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని కన్నెపల్లి గ్రామం గొర్రెల పెంప కం దారుల బాధిత కుటుంబాలకు జిల్లా పశు వైద్యా ధికారి కుమారస్వామి భరోసా ఇచ్చారు. ఆదివారం మండలంలోని కన్నెపల్లి గ్రామంలో ఇప్పటివరకు 32 గొర్రెలు మృతిచెందడంతో విచారణ జరిపించారు. కన్నపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు గొర్రె కాపరులకు సంబంధించి గొర్రెలు వరి ధాన్యంతో పాటు వరికి సంబంధించినవి తినడంతో 26 గొర్రెలు మృతి చెందినట్టు చెప్పారు. గొర్రెల పెంపకం దారులు గ్రామపంచాయతీ కార్యదర్శితో కలిసి పశువైద్యాధికారి రాజబాబుకు వివరించారు. వెంటనే స్పందించిన పశువైద్యాధికారి 70 పశువులకు వైద్యం అందించి భారీ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారని వెల్లడించారు. పశువులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన వెంటనే సమాచారం అందించాలని అన్నారు. గొర్రెల పెంపకం దారులు మేత విషయంలో పశువులకు ప్రమాదం కలిగించే మేతను నివారించాలని సూచించారు. అత్యవసర పరిస్థితిలో జిల్లా వైద్య యంత్రాంగం స్పందిస్తుందని భరోసా ఇచ్చారు. వ్యవసాయ ఉత్పత్తిదారులు వరి ధాన్యం వరి పొట్టు జాగ్రత్తగా పారవేయాలని రైతులకు సూచించార. గొర్రెల కాపర్లు మాట్లాడుతూ ఇప్పటివరకు 30 కి పైగా చనిపోయాయని, మరో 60, 70 గొర్రెల పరిస్థితి విషమంగా ఉందన్నారు. ఒక్క మొగిలి మధుకర్‌కు చెందిన 20 గొర్రెలు చనిపోయినట్టు మండల యాదవ సంఘం నాయకులు మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ పశువైద్యాధికారి రాజబాబు, రైతులు పాల్గొన్నారు.





కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు.

'విద్యార్థిని, సైన్స్ టీచర్‌లకు అభినందనలు'



నవతెలంగాణ-ములుగు

జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థిని, సైన్స్ టీచర్ లను ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు అభినందించారు. జాకారంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో సన్ రైజర్స్ హై స్కూల్ విద్యార్థి సూరం సిద్దు ప్రతిభ కనబర్చారు. కమ్యూనికేషన్ అండ్ ట్రాన్స్పోర్ట్ (మోడ్రన్ సిటీ) అనే అంశంపై నూతన ఆవిష్కరణ, శాస్త్రీయ ఆలోచన వైఖరులపై అత్యుత్తమ ప్రదర్శన చేసినందుకు రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానికకు ఎంపిక చేశారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన బాస్కెట్ బాల్ ఆట స్థలంను ఎస్ఐ ప్రారంభించి జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థిని, సైన్స్ టీచర్ ఈసం స్వామి, సారంగపాణిని అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ పెట్టం రాజు, వైస్ ప్రిన్సిపాల్ బల్గూరి జనార్ధన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంధన వనరుల పొదుపు భవితకు మదుపు

జాతీయ మిర్చి టాస్క్‌ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి



నవతెలంగాణ-మంగపేట

ఇంధన వనరుల పొదుపు భావితరాలకు మధుపు అని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎక్కటి సరోజని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పరిరక్షణ పై వ్యాస రచన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ తోట రవీందర్, జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాశిరెడ్డి సాంభశివరెడ్డి హాజరై మాట్లాడారు. ఇంధన వనరులను ఆదా చేసి భావితరాలకు బహుమానంగా ఇవ్వాలని అన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు ఇంధన పొదుపు పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మంగపేట సబ్ ఇన్‌స్పెక్టర్-2 సురేష్ కుమార్ విద్యుత్‌శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శర్మ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, కళాశాల అధ్యాపకులు సంతోష్ కుమార్, రవీంద్రనాయక్, రేణుకాదేవి, అనిల్‌కుమార్, లక్ష్మణ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



న్యాయం చేయాలని రాస్తారోకో

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

బస్సుడ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే మహిళా మృతి చెందిందని బాధిత కుటుంబానికి ప్రభుత్వం బాధ్యత వహించి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర నేతకాని రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం రాస్తారోకో చేపట్టారు. కన్నాయిగూడెం మండలంలోని దేవాదుల గ్రామంలో హనుమకొండ టు డిపోకు చెందిన ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులో అదే గ్రామానికి చెందిన శిలుముల లక్ష్మి బస్సు ఎక్కుతూ జారిపడి శనివారం మృతిచెందింది. అయితే డ్రైవర్ బస్సును ఆపకపోవడం వల్లనే మహిళా ప్రమాదానికి గురైందని తెలంగాణ రాష్ట్ర నేతకాని రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కావేరి చిన్నికృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగు మల్లయ్య లీగల్ అడ్వైజర్ రత్నం సుదర్శన్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వం ఉచిత బస్సులంటు ఏర్పాటు చేసి ఆర్టిసి బస్సుల సంఖ్యను తగ్గించిందని దాంతో మహిళలు వచ్చిన బస్సులలో ప్రయాణం చేయడానికి వెళుతుండగా డ్రైవర్లు బస్సులను ఆపడం లేదని దాంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. కన్నాయిగూడెంకు ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. మృతి చెందిన మహిళ కుటుంబానికి రూ.30 లక్షలు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

దేవాలయంలో వింత పువ్వు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర అభయ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలోని ఆదివారం ఓ మందార చెట్టు చూపర్లను కనువిందు చేసింది. దేవాలయ ప్రాంగణంలో వివిధ రకాల పూల మొక్కలు ఉన్నాయి. మందార పువ్వులు కోస్తుండగా ఒక పువ్వు మూడు రెక్కలు గోధుమ వర్ణంలో ఒకరిక్క ఎరుపువర్ణంలో పూసింది. ఆలయ అర్చకులు రాజ్ కుమార్ దాన్ని గమనించి ఆశ్చర్యం వ్యక్తం చేసి ఆలయంలో పెట్టారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ఆ పువ్వును చూసి స్వామి వారిని దర్శనం చేసుకున్నారు.

నవతెలంగాణ
మనసు తెలుగు పేపర్
4
జనగామ
సోమవారం| డిసెంబర్ 16, 2024| www.navatelangana.com



స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత

రూ.61వేలు అందించిన పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి గ్రామానికి చెందిన కన్నబోయిన రమేష్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా 2001-2002 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం రమేష్ కుటుంబ సభ్యులకు రూ.61వేల300 ఫిక్స్ డిపాజిట్ చేసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ రమేష్ మృతి బాధాకరమన్నారు. పదో తరగతి బ్యాచ్‌లో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పూర్వ విద్యార్థులు రమేష్ కుటుంబానికి అండగా నిలవడం పట్ల రమేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కత్తుల రామచందర్‌యాదవ్, దుంపల సంపత్. చిలుకమారి శ్రీధర్, చిదురాల రాజు, ఎండి, రహేమాన్, జిట్టబోయిన సంతోష్, గుంటిపల్లి గోవర్ధన్, రేగుల పర్శరాములు, పోగు గోపి, ఎండి, రహీమ్, ఎండీ తాహిర్‌లతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



పర్యాటకుల ప్రదేశాలుగా మహాకవుల క్షేత్రాలు

శరత్ సాహితీ కళా స్రవంతి అధ్యక్షుడు సబ్బని లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-పాలకుర్తి

పర్యాటకుల ప్రదేశాలుగా మహాకవుల క్షేత్రాలను అభివృద్ధి చేయడం అభినందనీయమని ప్రముఖ కవి, శరత్ సాహితీ కళా స్రవంతి అధ్యక్షుడు సబ్బని లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాల్కురికి సోమనాథని స్మృతి వనాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి ప్రాంతం కవులకు పుట్టినిల్లుగా పెట్టింది పేరని గుర్తు చేశారు. తెలుగు విశ్వవిద్యాలయానికి పాలకురికి సోమనాథని పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆయన వెంట సోమనాథ కళాపీటం గౌరవాధ్యక్షులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ పాల్గొన్నారు.



అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన పిట్టల కేశవులు తండ్రి పిట్టల చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సామాజికవేత్త కోడూరు శివకుమార్‌గౌడ్ బాధిత ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా అంత్యక్రియలకు గాను రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. దీంతో కేశవులు కుటుంబ సభ్యులు శివకుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్ల సిద్ధిరాములు, ఇటికాల అభినయ్, సొప్పరి కొమురయ్య, సిద్ధి రాములు పాల్గొన్నారు.



జీఎంపీఎస్ ధర్నాను జయప్రదం చేయాలి

. జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి సాదం రమేష్

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోగా గొల్లకురుమలకు రూ. 2లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని చెప్పి, ఏడాది గడుస్తున్నా ఆ హామీని నెరవేర్చని తీరుకు నిరసనగా గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) ఆధ్వర్యంలో హైదారాబాద్ ఇందిరా పార్కు వద్ద నిర్వహించే ధర్నాకు కాపరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి సాదం రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో అధ్యక్షులు మేకల మల్లేశం అధ్యక్షతన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మూడేండ్ల క్రితం గొర్రెల కోసం రూ. 80వేల మంది లబ్ధిదారులు రూ. 43,750 ఒకరేసి చొప్పున బ్యాంకు డీడీలు తీశారన్నారు. అప్పటి నుండి తెచ్చిన అప్పుకు మిత్తి కట్టలేక గొల్లకురుమలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జీవాల సంరక్షణలో ఎలాంటి బాధ్యత చర్యలు అధికారులు తీసుకోవడం లేదన్నారు. శాఖకు సంబంధించిన డైరెక్టర్, ఇతర యంత్రాంగాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం నియమించలేదని అన్నారు. ఏడాది పాలన గడించిందని సంబరాలు చేసుకోవడం మానేసి, గొర్ల కాపరులు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కర్ణాకర్, రాజు, శ్రీనివాస్, రాజ్ కుమార్, ప్రభాకర్, చంద్రయ్య, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పీఏసిఎస్ డైరెక్టర్‌కు ఛైర్మన్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన పీఏసిఎస్ డైరెక్టర్ చీదురు కిష్టయ్య గత కొంతకాలంగా గుండె సమస్యతో బాధపడుతూ అస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ క్రమంలో పర్వతగిరి సొసైటీ ఛైర్మన్ మనోజ్‌కుమార్ శనివారం విషయం తెలుసుకుని స్వయంగా ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి మనో ధైర్యం కల్పించారు.ఆయతో పాటు సిబ్బంది ఉన్నారు.

సుబ్బక్కపల్లి గ్రామంలో బూత్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ టేకుమట్ల

పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా జిల్లా అధ్యక్షులు ఆదేశాల మేరకు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు ఆధ్వర్యంలో సుబ్బక్కపల్లి గ్రామంలో బూత్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. బూత్ అధ్యక్షులుగ బొడ్డు రాజేందర్, కార్యదర్శిగా ఆనందపు ప్రభాకర్, ఉపాధ్యక్షుడి గా రాసమల్ల సాంబమూర్తి ని ఎన్నుకో బడ్డారు. ఈ ఎన్నికకు అధికారిగా శక్తి కేంద్ర ఇంచార్జ్ నాంసాని రమేశ్ వ్యవహరించి బూత్ అధ్యక్షుడికి ఎన్నిక పత్రం అందజేశారు. బూత్ కమిటీ ఎన్నికకు పరిశీలకుడిగా వ్యవహరించిన సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రాంచందర్ మాట్లాడుతూ కార్యకర్తలందరూ బేదాభిప్రాయాలకు తావివ్వకుండా సమిష్టిగా పనిచేసి పార్టీ ఎదుగుదలకు క షిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దుగ్యాల రామచంద్రావు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు శక్తి కేంద్ర ఇన్చార్జి నంసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కంఠమహేశ్వరుని మహోత్సవం

హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



వైభవంగా శ్రీ రేణుకా ఎల్లమ్మ జమదగ్ని మహాముని, శ్రీ కంఠమహేశ్వర స్వామి, సురమాంబదేవి కళ్యాణవేడుకలు ఆదివారం మండలంలోని మీదికొండ గ్రామంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామస్థులు పలు అభివద్ధి అంశాలపై ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వడ్లకొండ అంజయ్య, బూరు వెంకటయ్య మాజీ సర్పంచ్ నాగరబోయిన మణెమ్మ యాదగిరి, జిల్లా నాయకులు నాగరబోయిన శ్రీరాములు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎదునూరి రాజు, బలిజ రాజు, యూత్ నాయకులు జోగు వసంత, కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పొన్నం పారిజాత, చిలువేరు పెద్ద సమ్మయ్య, శ్రీనివాస్, జోగు ప్రశాంతి, చిలువేరు మధు, ఎలిశాల మహేందర్, నాగరాజు, మణికంఠ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

గ్రూపు రాజకీయాలు చేస్తే సహించేది లేదు

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేందుకు కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని, గ్రూపు రాజకీయాలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కార్యకర్తలకు స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని గూడూరు, నర్సింగాపురం తండా గ్రామాల ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సమావేశంలో గ్రామాల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కషి చేస్తుందని ప్రజలకు వివరించాలని సూచించారు. హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కే సబ్సిడీ గ్యాస్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని ప్రజలకు వివరించి చైతన్యం చేయాలని తెలిపారు. రైతులకు సాగునీరు అందించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. గ్రామాల్లో కొత్త, పాత అనే తేడా ఉండకూడదు అని, అందరూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా సమన్వయంతో పనిచేసి ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. సన్న రకం ధాన్యానికి క్వింటాలకు 500బోనస్‌తో వందలాది మది రైతులు లబ్ధి పొందారని, రైతుల్లో మరింత చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి జీర్ణించుకోలేకనే ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయని, ప్రతిపక్షాల విమర్శలను గ్రామస్థాయిలో తిప్పికొట్టేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సహకారంతో గూడూరు, నర్సింగాపురం తండా గ్రామాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కష్టపడే కార్యకర్తలు అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్, గూడూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు బెల్లి దేవేందర్ యాదవ్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ల ఆదినారాయణ, మాజీ సర్పంచులు మాచర్ల పుల్లయ్య, భూక్య శ్రీనివాస్ నాయక్, నాయకులు చిక్కుడు రాములు, కోడూరు మురళీధర్ రెడ్డి, లొంక చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

అశ్వరావుపల్లి కుడి కాలువ పనులు ప్రారంభం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నెల్లుట్ల గ్రామ శివారు అశ్వరావుపల్లి రిజర్వాయర్ కుడి కాలువ 16ఎల్ వద్ద వద్ద గ్రామానికి చెందిన రైతు మాజోజు హరిప్రసాద్ వ్యవసాయ భూమి వద్ద దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న కాలువ పనులను ఆదివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ వైస్ ఛైర్మన్ కొల్లూరి శివకుమార్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవతో నెలుట్ల గ్రామానికి సంబంధించిన మాజోజు హరిప్రసాద్‌ని ఒప్పించి వారికి రావాల్సిన పరిహారం ఆలస్యం అవుతున్న నేపథ్యంలో వారే స్వయంగా రూ.50వేలు రైతులకు ఇచ్చి వారి స్ఫూర్తితో తాను కూడా ఒక యాభై వేల రూపాయలు మొత్తంగా లక్ష రూపాయలు రైతుకు అందజేసినట్టు తెలిఆపరు. కాలువ పనులు వారం రోజుల లోపు పూర్తి చేసి నెల్లుట్ల, నాగారం, లింగాల గణపురం, పటేల్ గూడెం, నవాబుపేట గ్రామంతో పాటుగా ఈ అశ్వరావుపెల్లి కుడికాలువ ద్వారా మిగతా గ్రామాలైన గుమ్మడవెల్లి బండ్లగూడెం జీడికల్ సిరిపురం గ్రామాలకు 'కాలువ బాట' అనే కార్యక్రమంతో గోదావరి జిల్లాలో అందించే దిశగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ పనులకు సహకరించిన రైతు హరి ప్రసాద్‌కు మండల రైతాంగ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కీసర దిలీప్‌రెడ్డి, జీడికల్ దేవస్థానం ఛైర్మన్ ఏలే నరసింహులు (మూర్తి) , సీనియర్ నాయకులు బిట్ల బాబు, బొల్లంపల్లి నాగేందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీలం మోహన్, పిఎసిఎస్ ఛైర్మన్ మల్ల శ్రీశైలం, జిల్లా కార్యదర్శి దామెర నాగరాజు, పిఎసిఎస్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, మాజీ ఎంపీపీ బోయిని రాజు, మాజీ ఎంపీటీసీ కేమిడి బిక్షపతి, గవ్వల మల్లేశం, మోటె వీరస్వామి, తాటిపాముల రమేష్ మాజీ సర్పంచ్ దూసరి గణపతి, కత్తుల శ్రీపాల్‌రెడ్డి, కాటం కుమార్, విజయ భాస్కర్, మోటికే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-జఫర్‌గడ్

ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో 2007-2008 పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2007-2008 10వ తరగతి చదివిన విద్యార్థులు , చిన్ననాటిలో చదివిన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. నాడు చదువులు నేర్పిన ఉపాధ్యాయులకు పూలమాలతో శాలువలతో సత్కరించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి చేసిన జ్ఞాపకాలను గుర్తు చేశారు. విద్యార్థులు ప్రయోజకులు అయినప్పుడే ఉపాధ్యాయులకు ఆనందం అన్నారు. 2007-2008పూర్వ విద్యార్థులు తను చదువుకున్న పాఠశాలకు పాఠశాల బోర్డును బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంద్రారెడ్డి, వెంకటాచారి, మధుసూదన్, జె న్నయ్య పద్మలత, నజీమా, షర్మిల, పాషా, శ్రీలత, పూర్వ విద్యార్థులు తాళ్లపల్లి ఉపేందర్, మంచాల అనిల్, తోట రాజు, నంచర్ల శివ, సంగా కార్తీక్, యాకన్న పాల్గొన్నారు.



మతురాలి కుటుంబానికి మాజీ జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-లింగాల గణపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యడ చంద్రం (అబ్కారి) సోదరుడు కొయ్యడ లింగం సతీమణి శోభ ఇటీవల మరణించగా ఆదివారం వారి స్వగహంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల గణపురం మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ వైస్ ఛైర్మన్ కొల్లూరి శివకుమార్, జిల్లా కార్యదర్శి దామెర నాగరాజు, మాజీ ఎంపీటీసీ గాడిపెల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొయ్యడ రామలింగం, కొత్తకొండ గోవర్ధన్, మార్కెట్ డైరెక్టర్ నీలం మోహన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్ , జీడికల్ దేవస్థానం డైరెక్టర్ తుపాకుల వెంకటేష్, శరభారెడ్డి, యువజన నాయకులు బస్వగాని అనిల్‌గౌడ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చిటకోరు సంపత్ , బుషిగంపల ఆంజనేయులు, పిట్టల రాజు, కొయ్యడ లింగం, మండల యువత ఉపాధ్యక్షులు దామెర నవీన్, మండల యూత్ కార్యదర్శి దామెర ప్రభాకర్, ఓరుగంటి రాజు, నాగరాజు ఉన్నారు.

ద్విచక్ర వాహనం, కారు ఢీ : ఇద్దరికి గాయాలు

నవ తెలంగాణ బచ్చన్నపేట

మండల కేంద్రానికి చెందిన సందెల శ్రీనివాస్ కుమారుడు అశ్విన్, సందెల రాము కుమారుడు అంజి తమ సొంత పనుల నిమిత్తం జనగామ జిల్లా కేంద్రానికి వెళ్తుండగా జనగామ నుండి అధిక వేగంతో వస్తున్న కారు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరికీ గాయాలయ్యాయి. కాగా అందులో అశ్విన్‌కు తీవ్ర గాయాలు కావడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సంఘటన విషయంపై జనగామ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.



స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్‌లు సత్తా చాటాలి

రాజకీయ పార్టీలకు ముదిరాజులే కీలకం

మాజీ సైనిక వైద్యాధికారి డాక్టర్ కల్నన్ బిక్షపతి

నవతెలంగాణ-పాలకుర్తి

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్‌లు తమ సత్తా చాటాలని మాజీ సైనిక వైద్యాధికారి డాక్టర్ కల్నన్ బిక్షపతి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోనిముదిరాజ్ కమ్యూనిటీ హాల్లో ముదిరాజ్ సొసైటీ అధ్యక్షుడు దాసరి మధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కల్నన్ బిక్షపతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ముదిరాజ్‌లు రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకుగా మారకూడదని,రాజకీయ పార్టీలకు ముదిరాజ్‌ల ఓట్లే కీలకమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్‌లు ప్రజాప్రతినిధులుగా గెలుపొందాలని సూచించారు. పార్టీలకతీతంగా ముదిరాజ్‌లు ఐక్యంగా ఉంటేనే రాజకీయ పార్టీల్లో వణుకు పుడుతుందన్నారు. ముదిరాజ్‌ల ఐక్యతకు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మాజీ ఉపసర్పంచ్ తరాల చంద్రబాబు, నాయకులు మామిండ్ల శ్రీను, కత్తి దస్తగిరి, దేశ బోయిన శ్రీనివాస్, మామిండ్ల సోమయ్య, జీడి నిరంజన్, మామిండ్ల (ఫోనెక్స్) యాకయ్య, మామిండ్ల లక్ష్మణ్, జీడి శోభన్ బాబు, సోమల్లు పాల్గొన్నారు.



ఘనంగా తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు హాజరైన ఝాన్సీరెడ్డి జన్మదిన కేక్ కట్ చేసి తిరుపతిరెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్‌నాయక్, పాలకుర్తి కొడకండ్ల దేవరుప్పుల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధరవత్ సురేష్ నాయక్ , నల్ల శ్రీరామ్, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నలమాస రమేష్ గౌడ్, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధారావత్ రాజేష్ నాయక్, విఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మెలుగూరి యాకయ్య గౌడ్, పెనుగొండ రమేష్, అందె యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



మూలన మూలుగుతున్న

ఏజెన్సీ మహిళా సంఘాల ప్రభుత్వ చీరల

మండల సమైక్య కార్యాలయంలో నిల్వ..

పంపిణీలో అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం...

నవతెలంగాణ-గూడూరు

తెలంగాణ ప్రభుత్వం ఏజెన్సీ మండలాలలోని మహిళా సంఘాల సభ్యులకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్లక్ష్యానికి గురవుతుంది. మహబూబాబాద్ జిల్లాలో ఏజెన్సీ మండలాలైన కొత్తగూడ, గూడూరు,గంగారం మండలాలకు సంబంధించిన ప్రభుత్వ చీరలు గత నెల 15 రోజుల క్రితం గూడూరు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో దింపారు . గూడూరు మండలంలోని ఏజెన్సీ గ్రామాలలో ఉన్న మహిళలకు ఐకెపి సిబ్బంది ద్వారా 7వేలకు పైగా చీరలను పంపిణీ చేశారు. కానీ కొత్తగూడ, గంగారం మండలాలకు చీరలను సుమారు మూడు వేల వరకు ఉంటాయి. పట్టు చీరలను తీసుకువెళ్లక పోవడంతో మండల పరిషత్ కార్యాలయం నుండి మండల సమైక్య కార్యాలయానికి తరలించారు. కొత్తగూడ, గంగారం మండలాలకు సంబంధించిన అధికారులు ఆ ప్రభుత్వ చీరలను తీసుకువెళ్లి ఏజెన్సీ మహిళలకు అందించాల్సి ఉండగా వారి నిర్లక్ష్య ధోరణి వల్ల చీరలు గూడూరు మండల సమైక్య కార్యాలయంలోనే మూలనపడి ఉన్నాయి. రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క సొంత నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడ,గంగారం మండలాల చీరలు పంపిణీ కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఏజెన్సీ మహిళా సంఘాల మహిళలకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి చీరలు పంపిణీ చేస్తే అమలు నోచుకోకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే చీరలు పంపిణీ చేయాలని మహిళలు కోరుతున్నారు. మండల సమైక్య కార్యాలయంలో ప్రభుత్వ చీరల పంపిణీ సంబంధించిన బ్యాగులు నిల్వ ఉన్న విషయంపై గూడూరు ఏపీఎం రవీందర్‌ను వివరణ కోరగా కొత్తగూడ, గంగారం సంబంధించిన చీరలు అని తేల్చి చెప్పారు. గూడూరు మండల సమైక్య కార్యాలయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని మండల సమైక్యకు తరలించిన క్రమంలో ఎన్నికల కోడ్ రావడంతో సుమారు 4వేలకు పైగా చీరలు గత ప్రభుత్వ చీరలు మండల సమైక్యలను నిల్వ ఉన్నాయి.

ఏఎస్ఐ పేరుతో ఘరానా మోసం

రూ.60వేలు మోసపోయిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రానికి చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడికి గూడూరు స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నానని గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి ఆదివారం సాయంకాలం 60 వేల రూపాయలు అర్జెంటుగా కావాలని అనడంతో ఫోన్ పే ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయుడు పంపిన సంఘటన చోటుచేసుకుంది. ఫోన్ పే చేయమని నేను తమరికి డబ్బులు పంపిస్తానని చేయడంతో ఫోన్ పే ద్వారా డబ్బులు పంపారు. డబ్బులు పంపియక పోవడంతో అదే ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేయగా ఫోన్ స్విచాఫ్ చేయడంతో సదరు ఉపాధ్యాయుడు గూడూరు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఏఎస్ఐ అని చెప్పినా వద్ద డబ్బులు ఫోన్ పే చేయించుకోవడం జరిగిందని, ఎవరు అని ఏఎస్ఐని అడిగేసరికి ఇక్కడ ఏఎస్ఐ అలాంటి నంబర్ గల వ్యక్తులు ఎవరు లేరని పోలీసులు తెలియజేయడంతో మోసపోయినట్లు నిర్ధారణకు వచ్చాడు. మోసపోయిన ఉపాధ్యాయుడు సబర్ క్రైమ్‌లో ఫిర్యాదుతో పాటు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

వధూవరులకు మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాముత్తారం మండలం మినాజీపేట గ్రామంలో సింగిల్ విండో వైస్ ఛైర్మన్ వెల్మరెడ్డి అనిల్‌రెడ్డి సోదరుడు మధుకర్‌రెడ్డి-మేఘన రిసెప్షన్ వేడుకల్లో ఆదివారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట మహాముత్తారం బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

రూ.5 లక్షల పరిహారం చెల్లించాలి

రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

అమ్మాపురం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఈ నెల 10న లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో క్షతగాత్రుడైన హమాలీ స్ఫూర్తి దాస్‌కు 5 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం అమ్మాపురం గ్రామంలో ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో నిద్రిస్తున్న హమాలీ స్ఫూర్తి దాస్ చేతి వేళ్ళ మీదిగా లారీ తీసుకెళ్లడంతో వేల్లు నుజ్జునుజ్జు అయ్యాయని అన్నారు. బిహార్‌కు చెందిన హమాలీ కావడంతో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు లారీ ఓనర్‌తో కుమ్మక్కై హమాలీకి రూ.50 వేలు చెల్లించి లారీపై కేసు కూడా పెట్టకుండా అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే హమాలీకి న్యాయం చేయాలని సదరు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్ర పాలన

బీజేపీ రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు

నవతెలంగాణ -మరిపెడ

కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్ర పాలన సాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరమైన ప్రజలకు చేసిందేమీ లేదని బీజేపీ రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు అన్నారు. ఆదివారం మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వైవి రావుతో కలిసి రాష్ట్ర నాయకులు రాంబాబు పాల్గొన్నారు. మరిపెడ మండల అధ్యక్షులు కట్టోజు గంగాధర్ అధ్యక్షతన నిర్వహించిన మండలబూత్ స్థాయి అధ్యక్షుల సమావేశంలో రాంబాబు మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. అభివ ద్ధి పనులు కొనసాగడం లేదని స్థానిక ఎన్నికలు నిర్వహించడంలో ఆలసత్వం కారణంగా గ్రామాలలో అభివ ద్ధి పనులు నిలిచిపోయాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులనుంచి ఏ పనులు చేపట్టడం లేదనిఆరోపించారు. రాబోయే రోజుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేసి వాటి పరిష్కారానికి క షి చేస్తామని అన్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న,మండల అధ్యక్షులు కట్రోజు గంగాధర్, జిల్లా నాయకులు పాల్వాయి భాస్కర్,బీ సుధాకర్,బీ రమేష్,హుస్సేన్ నాయక్, బీ సాయి కుమార్,ఓ రవి,బీ సక్రు,జీ వెంకన్న,టీ సతీష్, బీ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

5

మహబూబాబాద్

సోమవారం డిసెంబర్ 16, 2024

ఉచిత కంటి వైద్య శిబిరం



నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబరానికి విశేష స్పందన వచ్చింది. 350 మందికి బీపీ షుగర్ కంటి పరీక్షలు చేయగా వారిలో కంటి లోపం వున్నా 90 మందిని గుర్తించి ఉచిత ఆపరేషన్ కోసం హైదరాబాదులోని శంకర హాస్పిటల్‌కు పంపించడం జరిగిందని బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావటానికి సహకరించిన అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్, మోకాళ్ళసంతోష రాణి వెంకటేష్ మాజీ ఎంపిటిసి, ననుబోతుల స్వప్న లింగన్న మాజీ ఎంపిటీసి, భూపతి తిరుపతి మాజీ సర్పంచ్, బానోత్ కిషన్ మాజీ సర్పంచ్, బంగారి నరేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య

నవతెలంగాణ- మరిపెడ

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి ప్రజలను ఆదుకోవాలని సోయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని జనాభా తమాషా ప్రకారంగా వారి నిధులను వారికి సక్రమంగా ఖర్చు చేయడం లేదని, ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమైనట్లు సీపీఐ(ఎం) మహబూబాద్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆల్వాల వీరయ్య అన్నారు. మరిపెడ మండలం అనెపురం గ్రామంలో ఆదివారం సీపీఐ(ఎం) బృందం సర్వే నిర్వహించారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు అంతర్గత రహదారులు, సీసీ రోడ్లు సైడ్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వ హాస్పిటల్స్ గ్రంధాలయాలు, ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలుపరిచి రోజు వేతనం రూపాయలు ఆరు వందలు ఇవ్వాలని అన్నారు. పని లేని రోజుల్లో కూలీల కు పని కల్పించాలని కో రారు. పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఎస్ఆర్ఎస్‌పి కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపాలని, ప్రభుత్వ బంజరాయి మిగులు భూములను పేదలకు పెంచాలని డిమాండ్ చేశారు. మండల నాయకులు బాణాల రాజన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నమోదులో ఇంటి పన్నుల వసూళ్లు అపాలి

నవతెలంగాణ-గార్ల

ఇందిరమ్మ ఇండ్ల కోసం అధికారులు నమోదు చేస్తున్న సర్వేలో అన్ని గ్రామ పంచాయతీలలో ఇంటి పన్నులు వసూళ్లు చేస్తున్నారని, దీనిని ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి మండిపడ్డారు. సీపీఐ(ఎం) అధ్యర్యంలో గార్ల-1, గార్ల-2, పినిరెడ్డిగూడెం శాఖల అధ్వర్యంలో శనివారం ఇంటింటి సర్వే ను క్షేత్ర స్థాయిలో చేపట్టారు. సర్వే బృందం దృష్టికి పలు విషయాలను ప్రజలు వెల్లడించారు. నూతన రేషన్ కార్డులు లేక ఇండ్ల కోసం దరఖాస్తు లు పెట్టుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. రేషన్ కార్డులు రావడం లేదని పిల్లల పేర్ల మార్పులు, చేర్పులు చేయడం కోసం ఎన్నో ఎండ్లుగా ఎదురుచూస్తున్నామ వాపోయారు. ప్రతి ఇద్దరు రైతులలో ఒక్కరికీ పూర్తి గా రైతు రుణాలు మాఫీ కాలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు తక్షణమే అందించాలని, మహిళలకు 2500 రూపాయల హామీని వెంటనే నెరవేర్చాలని కోరారు. అధిక శాతం ప్రజలు గ్యాస్ సబ్సిడీ పడక తంటాలు పడుతున్నామని సమస్యను పరిష్కరించాలని కోరారు. మండల కేంద్రానికి చెందిన గజ ఈతగాడు, అనేక మందిని కాపాడి ఉన్నతాధికారుల ద్వారా ప్రసంశలు అందుకున్న కుంట పుల్లయ్య ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ఇందిరమ్మ ఇళ్ళు, ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. మండల నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి, కుంట ఉపేందర్,అయా శాఖల కార్యదర్శులు అలవాల రామకృష్ణ, వంగూరి కొండయ్య, సభ్యులు సంగు నాగరాజు, జి.వీరభద్రం, లల్లూ, ఉపేందర్, రాము,బాల, కార్యకర్తలు ఉన్నారు.

ముమ్మరంగా ఇంటింటికి సీపీఐ(ఎం)

నవతెలంగాణ -కురవి

నేరడలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ పిలుపు మేరకు ఆదివారం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం ఆదివారం నిర్వహించడం జరిగింది. సర్వేలలో అనేక సమస్యలు బయటకు వచ్చాయని పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మల్లయ్య, సీనియర్ నాయకులు చెల్లగొల్ల మల్లయ్య తెలిపారు. నేరడ పెద్ద చెరువు నుండి, పెద్ద కాలువ మరమ్మతులు చేయాలని 200 ఎకరాలు పంట పండించే రైతులను ఆదుకోవాలని కోరారు. సదరన్ సర్టిఫికెట్ ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా నేటి వరకు పింఛన్లు ఇవ్వలేదని, నిరుపేదలకు ఇల్లు ఇవ్వలేదని వాపోయారు. రేషన్ కార్డులు లేవు, కోతుల సమస్య, తదితరవి అనేకం ఉన్నాయని అన్నారు. పార్టీ గ్రామ నాయకులు చెల్లగొల్ల మల్లయ్య, కొండ బత్తుల వెంకన్ననూకలవీరన్న, అడ్డగోడ ఐలయ్య, జక్కుల వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.

ఇంటి కన్నెలో మౌలిక వసతులు కల్పించాలి

నవతెలంగాణ కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో ఇంటి కన్నె గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న కోరారు. సీపీఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శి ముద్రకొల శ్రీను ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి సర్వే నిర్వహించారు. గత పది సంవత్సరాల నుండి తెల్ల రేషన్ కార్డు లేక నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఎలాంటి లబ్ధి చేకూరడం లేదన్నారు. ఎస్సీ కాలనీలో మౌలిక వసతులు లేవని అన్నారు. ముత్యాలమ్మ గుడి నుండి నాగారం ఏటిగడ్డ వరకు రైతుల వ్యవసాయ భూముల ఉన్నందున రాకపోకులకు ఇబ్బందులు కలగకుండా డాంబర్ రోడ్డు వేయాలని కోరారు. ఆంజనేయుని గుడి ముందు నుండి ఎస్సీ కాలనీకి డాంబర్ రోడ్డు వేయాలని అన్నారు. గ్రామంలోని ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసినారు. మండల కమిటీ సభ్యులు జల్లే జయరాజు, అల్పుగొండ సావిత్ర, సోమారపు ఎల్లయ్య పాల్గొన్నారు.

జాబితాలో పారదర్శకత ఉండాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రభుత్వం పేదలకు అందించే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలో పారదర్శకత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు డిమాండ్ చేసినట్లు తెలిపారు. మండలంలోని మునిగలవీడు గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సర్వే నిర్వహించారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలి పోయి చాలా రోజులు అయినప్పటికి నష్టపరిహారంగానీ, ఇందిరమ్మ ఇల్లు కానీ రాలేదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు మొదటి ప్రాధాన్యత గతంలో కూలిపోయిన వారికి ఇండ్లను మంజూరు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. యాకుబు, మచ్చ వెంకన్న, బిక్షపతి నాయక్, మంగ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు

నవతెలంగాణ - కురవి

ఈ నెల 26, 27 తేదీలలో మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో జరగబోయే ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండని ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో సంబంధిత పోస్టర్లను ఆవిష్కరించి జ్యోతిబసు మాట్లాడారు. విద్య కాషాయీకరణకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానం రద్దుకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై మరో పోరాటం రూపకల్పనకు ముందడుగు కోసం ప్రతి ఒక్కరూ కదిలి రావాలని కోరారు. విద్యార్థులందరికీ శాస్త్రీయమైన విద్యా విధానం అందించాలని డిమాండ్ చేశారు. సమావేశలకి ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షుడు విపి సాను గ పాల్గొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్షులు కొలిపాక వీరేందర్ నాయకులు మనోజ్, నరేష్, సుమంత్, వరుణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా.. ఇంటింటికి సీపీఐ(ఎం)



జమండ్ల పల్లిలో రైతుల భూములకు పట్టాలు ఇవ్వాలి : సీతారాంనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జమానా పెల్లి రెండు మూడవ వార్డులలో రైతులు సాగు చేస్తున్న భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ పట్టణం లోని 2, 3వ వార్డు జమాండ్లపల్లిలో వార్డు బాధ్యురాలు పిట్టల తిరుపతమ్మ అధ్యక్షతన ప్రజాసమస్యల అధ్యాయునికి ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం చేపట్టారు. సీతారాంనాయక్ హాజరై మాట్లాడుతూ... జమాండ్లపల్లిలో 40సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్న 70శాతం రైతులకు పట్టాలు రాకపోవడంతో రైతు బీమా, రైతుబంధు పొందలేక పోతున్నారని అన్నారు. పట్టాలు ఇచ్చేంతవరకు రైతులకు అండగా తమ పార్టీ ఉంటుందని అన్నారు. పోరాటాల ద్వారానే పట్టణం లోని 5వేల మంది పేదలకు ఇంటి పట్టాలు ఇప్పించిన ఘనత ఎర్ర జండాదే అని అన్నారు. వార్డుల్లో పూర్తిగా సైడ్ డ్రైనేజి వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. పింఛన్ లు రేషన్ కార్డులు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక అనేక అవస్తలు పడుతున్నారని అన్నారు. సమస్యలు పరిష్కరించి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజా ఉద్యమాలు చేస్తామని అన్నారు. వార్డు భాద్యులు ఎలకటి సైదులు, దొడ్డా రాజేశ్వరి, కొప్పుల వెంకన్న, అక్కెన పల్లి విజయ్, బొమ్మగాని మహేష్, మాదిన బుర్ర కవిత, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగ్రహానికి గురికాక తప్పదు

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయక పోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని సీపీఐ(ఎం) పట్టణ టూ టౌన్ కార్యదర్శి అల్లి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం సమస్యల అధ్యయనం కోసం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం 19 33 36 వార్డులలో చేపట్టారు. మొత్తం 17 వార్డులలో సర్వే పూర్తి చేశారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, వీటిని అమలు చేయకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని అని హెచ్చరించారు. పేదల నివసిస్తున్న కాలనీలలో సైడ్ కాలువలు లేవని, 58 జీవో పట్టాలు, ఇంటి నెంబర్లు, వీధి దీపాలు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇలా అనేక రకాల మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే పరిష్కరించకుంటే పోరాటాలు నిర్వహిస్తాదని హెచ్చరించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కమిటీ సభ్యులు హేమానాయక్, ఏరియా కమిటీ సభ్యులు ఎస్కే తజ్జు, ఎర్ర శ్రీనివాస్ పులుగుజు వెంకన్న, భాస్కర్, చాందు, అంజి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను వార్డుల వారీగా సభలు నిర్వహించి పారదర్శకంగా ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) పట్టణ నాయకులు నక్క సైదులు డిమాండ్ చేశారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధి 19వ వార్డులో కవిత కాలనీ అయ్యప్ప నగర్, దాసరి నాగభూషణరావు, కాలనీ రెడ్డి బజార్ లో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమంలో భాగంగా సర్వేలు నిర్వహించారు. నక్క సైదులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వంలో అధికారులు రాజకీయ నాయకులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అసలైన లబ్ధిదారులకు అందకుండా డబ్బులు దందాతో కొంతమంది అనర్హులకు ఇండ్లను పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఈసారైనా నిజమైన పేదల స్వంత ఇంటి కళలను సహకారం చేసే విధంగా అధికారులు రాజకీయాలకు పైరవీలకు తావు లేకుండా పేదలకు అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాడుతామని హెచ్చరించారు మందుల మహేందర్, ఇల్లుటూరి లాలయ్య నల మాస బేబీ, రాకురుపలయ్య, నోముల నరసింహారావు, యాతం రమేష్, సాంబ పాల్గొన్నారు.

శాశ్వత డ్రైనేజీని నిర్మించాలి

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో పేరుకుపోయిన పలు గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) నాయకులు కోరారు. ఆదివారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. మాలగూడెం, పాత బజారు, ఎస్సీ కాలనీలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గుర్తించారు. గ్రామానికి ఐమాక్స్ లైటింగ్ వచ్చిన తర్వాత పలు కాలనీ, తండాలలో ఉన్న వీధిలైట్ల నిర్వహణ సరిగా లేదన్నారు. 4,5 వార్డులలో సరైన డ్రైనేజీ లేకపోవడంతో ఇండ్లలో ఉన్న నీరు బయటకు వచ్చి రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయని తెలిపారు. శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. రూ. 500 గ్యాస్ సబ్సిడీల కోసం దరఖాస్తు చేసిన నేటికీ వారి అకౌంట్ లో సబ్సిడీ పడటం లేదని ఆవేదన చెందారు. వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు ఆసరా పింఛన్లు కొత్తగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు పింఛన్ ఇవ్వాలని కోరారు. సీపీఐ(ఎం) మండల నాయకులు జిన్నా లచ్చయ్య, గ్రామశాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య, నాయకులు నందిపాటి వెంకన్న, ఎర్ర వెంకన్న, జిన్న మాధవి, సుజాత, స్థానికులు అనపర్తి ఉపేందర్, జిన్నా ఉపేంద్ర సోమయ్య, యాకన్న, తదితరులు ఉన్నారు.

దళితవాడను అభివృద్ధి చేయండి

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ద్వారా నిధులు కేటాయించి దళిత వాడలను అభివృద్ధి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం మాదాపురం గ్రామంలో సుమారు ఎస్సీ కాలనీలో 100 కుటుంబాలకు పైగా ప్రజలు నివాస ఉంటున్నారని అన్నారు. 40 కుటుంబాలకు ఇండ్లు లేక ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. సిసి రోడ్లు, సైడ్ కాలువలు లేక ప్రజలు ఇబ్బందుల గురవుతున్నారని అన్నారు. గత సంవత్సరం ఉపాధి హామీ పనులు చేసినప్పటికీ 50 మందికి డబ్బులు రాక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. పార్టీ మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, మండల కమిటీ సభ్యులు చేపూరి గణేష్, దుడ్డేల బ్రహ్మం ఆరూరి శ్రీను బాబు, కూరాకుల కృష్ణ, నక్క నాగన్న వెంపటి వెంకన్న, సూరమ్మ, నీలమ్మ, ఎల్లయ్య శారద తదితరులు పాల్గొన్నారు.









అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) 28వ వార్డు ఇన్చార్జి చీపిరి యాకయ్య డిమాండ్ చేశారు. ఆదివారం 28వ వార్డులో పార్టీ ఆధ్వర్యంలో సమస్యల అధ్యయనం కోసం వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. యాకయ్య మాట్లాడుతూ వార్డులో అనేక పేదలు ఇంటి స్థలం, సొంత ఇండ్లు లేక కిరాయికి ఉంటున్నారని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన గృహలక్ష్మి పథకం ప్రతి పేదవారికి అందేలా కృషి చేయాలని కోరారు. లేదంటే ప్రజా ఉద్యమాలుచేస్తామని హెచ్చరించారు. పార్టీ పట్టణ నాయకురాలు మాజీ వార్డ్ కౌన్సిలర్ శాగంటీ భాగ్యమ్మ 32వ వార్డు ఇంచార్జ్ వీరనేని సుధాకర్, పార్టీ సీనియర్ సభ్యులు సుర్నపు ముత్తయ్య, పూల ఉపేందర్, వేమూరి సందీప్, కందుల విజయ్, అంబాల సాయి, గుర్రాల టిల్లు శాగంటి వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



19న చలో హైదరాబాద్ జయప్రదం చేయాలి

జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్.

నవతెలంగాణ-ఇనుగుర్తి

గొల్లకురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 19 చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ గొల్లకురుమలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం గ్రామం దొడ్డి కొమరయ్య సెంటర్‌లో సొసైటీ ఆధ్వర్యంలో సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ మాట్లాడారు. గొల్లకురుమలకు రెండు లక్షల రూపాయల నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ 19న ఇందిరా పార్క్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే గొల్లకురుమలకు నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చివిస్మరించిందని అన్నారు. రాష్ట్రంలో కనీసం పశుసంవర్ధక శాఖకు డైరెక్టర్‌ను, మంత్రిని కేటాయించని పరిస్థితి ఉందన్నారు. ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పటల్ ఏర్పాటు చే యాలని, ఖాళీగా ఉన్నవెటర్నరీ వైద్య పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గొర్రెలు,మేకలకు ఉచితంగా ఇన్సూరెన్స్ కల్పించాలని, 50 సంవత్సరాలు దాటిన గొల్లకురుమలకు రూ.5000 పింఛన్ ఇవ్వాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్లకాపరులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలన్నారు. కొత్త జిల్లాల ప్రతిపాదికన జిల్లా యూనియన్లు విభజించి, సొసైటీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సంఘం మండల అధ్యక్షులు చిన్నాల కట్టమల్లు, నర్రా అశోక్, రాజు, నరేష్, వెంకన్న, జక్కుల ఏకాంబరం, కొమ్ముల కుమార్, భాష బోయిన మదర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాపార్క్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

నెల్లికుదురు : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గొల్ల కురుమలకు రెండో విడత గొర్ల పంపిణీ చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిసెంబర్ 19న ఇందిరాపార్క్ వద్ద జీఎంపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను గొల్ల కురుమలు గొర్రెల పెంపకం దారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జీఎంపీఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక మండల కేంద్రంలో గ్రామ సొసైటీ ఆధ్వర్యంలో ధర్నా కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం గ్రామ అధ్యక్షులు మంచాల వెంకన్న అధ్యక్షతన జరిగిన సొసైటీ సమావేశంలో అశోక్ మాట్లాడారు. ప్రభుత్వం స్పందించి నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజాభవన్ ముట్టడికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. జీఎంపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మంచాల హరీష్, మండల అధ్యక్షులు ఆకుల రాజు,కావాటి యాకన్న, దొంతుల వెంకన్న, కొంపల్లి శ్రీశైలం, రాంమల్లు, భక్తిపట్ల సతీష్ , శ్రీశైలం ,వేణు తదితరులు పాల్గొన్నారు.

నగదు బదిలీ, రూ.2 లక్షలు అమలు చేయాలి : జీఎంపీఎస్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రెండవ విడత గొర్ల పంపిణీ చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని.. గత ప్రభుత్వ హయాంలో మొదటి విడత పంపిణీలో జరిగిన అవకతవకలకు అవినీతికి తావు లేకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం లబ్ధిదారుల వ్యక్తిగత ఎకౌంట్లోకి 2 లక్షల రూపాయల నగదు బదిలీ చేసే విధంగా హామీని అమలు చేయాలని జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొమ్మనబోయిన యాకయ్య ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రెండో విడత గొర్రెల పంపిణీ పథకం అమలుకు ధర్నా చేస్తున్నట్టు చెప్పారు. ఆదివారం తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలో జీఎంపీఎస్ తొర్రూరు మండల అధ్యక్షుడు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు.ముఖ్యఅతిథిగా యాకయ్య మాట్లాడుతూ డిసెంబర్16 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాలలో గొర్ల పెంపకం దారుల సమస్యలు పరిష్కారానికి గొర్ల పంపిణీ కై ప్రత్యేక చర్య తీసుకొని నగదు బదిలీ ద్వారా అమలు చేయాలన్నారు.రెండేండ్ల తర్వాత కట్టిన డీడీలను తిరిగి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. ఇచ్చిన హామీని అమలు చేసి మాట నిలబెట్టుకోకుంటే రానున్న రోజుల్లో ప్రజాభవన్ ముట్టించడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. చర్లపాలెం సొసైటీ అధ్యక్షులు గజ్జి మల్లయ్య, ఎద్దు మహేష్, గాజు చంద్రశేఖర్, గజ్జి యాకయ్య, తండ నరేష్, గజ్జి బీమయ్య, గజ్జి మురళి తదితరులు పాల్గొన్నారు.

‘టెన్త్‌లో గ్రేడులా ? మార్కులా?’ అంశంపై చర్చాగోష్టి

నవతెలంగాణ-తొర్రూరు

చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్‌లో ఆదివారం పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో గ్రేడుల విధానం మంచిదా? మార్కుల విధానం మంచిదా? అనే అంశంపై జరిగిన చర్చాగోష్టి అర్థవంతంగా సాగిందని ఆ ఫోరమ్ మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జీ దొనికెన కుమారస్వామి తెలిపారు. తొర్రూర్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు, విద్యావేత్త సుందర్ రాజు, తొర్రూర్, పెద్దవంగర మండలాల ఎంఈవోలు మహంకాళి బుచ్చయ్య బుదారపు శ్రీనివాస్, పీజీ హెచ్ఎం తండ ప్రభాకర్, పల్లా వేణుమాధవ రెడ్డి, మహాత్మా జ్యోతిబా పూలే స్కూల్ ప్రిన్సిపాల్ అక్కెర శంకర్, ట్రస్మా నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమాండ్ల దేవేందర్ రెడ్డి, జిల్లా అద్యక్షులు ముత్తినేని జయప్రకాశ్ , మండల అధ్యక్షులు తాళ్ళపెల్లి రమేష్, విద్యావేత్త ఎమ్మెస్ బాను, మదర్ పేరెంట్స్ బొమ్మెర స్వప్న, మొగుళ్ళ రజిత, వి. రవీంద్రనాథ్, నాగ మల్లయ్య, బుచ్చిరామయ్యతో పాటు ఔత్సాహిక పేరెంట్స్, విద్యార్థులు వివిధ ప్రాంతాల నుండి పలువురు ప్రభుత్వ విద్యా శాఖాధికారులు, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు, గురుకుల ప్రిన్సిపాల్‌లు, ప్రైవేటు విద్యా సంస్థలకు చెందిన ట్రస్మా రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, ప్రముఖ విద్యావేత్తలు, విషయ నిపుణులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు. చర్చాగోష్టిలో వక్తలు మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులకనుగుణంగా విద్యను అందించాలని అందుకు అనుకూలమైన కర్రికులం తయారు చేయాలని అన్నారు. ఒత్తిడి లేని విద్యావిధానం, ప్రశ్నల స్వరూపం ఉండాలని, భవిష్యత్తులో స్థిరపడడానికి కావలసిన విద్యతో యువత పెడదారి పట్టకుంటా ఉంటారని అభిప్రాయపడ్డారు. మెజారిటీ వక్తల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని, తయారు చేసిన తుది ఫలిత పత్రాన్ని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ తరఫున ప్రభుత్వానికి రిప్రజంటేషన్ చేయడం జరుగుతుందని దొనికెన కుమారస్వామి తెలిపారు.



అదనపు కట్నం కోసం వేధింపులు..

కేసు నమోదు: ఎస్సై క్రాంతి కిరణ్

నవతెలంగాణ పెద్దవంగర:

అదనపు కట్నం కోసం భార్యా ను వేధిస్తున్న ఓ భర్త పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలోని శంకర్ తండాకు చెందిన బానోత్ అనుష ను కేసముద్రం మండల పరిధిలోని సప్పిడిగుట్ట తండాకు చెందిన బానోత్ రాజేష్ కు ఇచ్చి 2016 లో వివాహం చేశారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత కొంత కాలంగా అదనపు కట్నం తేవాలని వేదింపులకు గురి చేయగా బాధితురాలు ఇటీవల పోలీసులను ఆశ్రయించింది. దీంతో రాజేష్ తో పాటు అతని తల్లిదండ్రులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కేసు విచారణ కొనసాగిస్తున్న క్రమంలో రాజేష్ అస్వస్థతకు గురైనట్టు, ఘటనకు సంబంధించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఘటనపై నిందుతుడు చేసిన ఆరోపణలు అవాస్తవం అన్నారు.

రుణమాఫీ చేయాలని రైతు కన్నీటి రిలే దీక్ష

నవతెలంగాణ - కురవి



రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు పంట రుణ మాఫీ చేయానలి కోరుతూ తట్టుపల్లి గ్రామానికి చెందిన రైతు బేతమళ్ళ సహాదేవ్ ఆదివారం కురవి మండల కేంద్రంలోని శ్రీ వీరభద్రస్వామీ సెంటర్ లో "రైతు కన్నీటి రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. అన్ని అర్హతలు ఉన్న రూ.83వేలు రైతురుణమాఫీ కాకపో వడంపై అధికారులను అడిగితే తమకు తెలియదని చెబుతున్నారని అన్నారు. తనతోపాటు, రూ.2లక్షల లోపు రుణాలు ఉండికూడా మాఫీ వర్తించని సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు ఈ దీక్ష చేస్తున్నట్లు చెప్పారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం సహాదేవ్ దీక్షకు టీయుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గుగులోత్ రవి, నూతక్కి సాంబశివరావు, నూతక్కి నర్సింహా రావు, బాదావత్ రాజునాయక్, తదితరులు సంఘీభావం తెలి పారు. ప్రభుత్వం స్పందించి అర్హులైన రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ అందేలా చూడాలని కోరారు.



సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహం అందించాలి

మహా అన్నదానం చేయడం అభినందనీయం

కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

ఘనంగా ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తొర్రూరు

సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహం అందించాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ మండల,పట్టణ కమిటీల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. పట్టణంలోని ముస్లిం సోదరులతో కలిసి మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేశారు. మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్, యువజన కాంగ్రెస్ నాయకులు తూనం శ్రావణ్ కుమార్ ల ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను ఝాన్సీ రెడ్డి చేతుల మీదుగా కట్ చేసి, టపాకాలు కాల్చి, మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పుట్టినరోజు ప్రతి ఒక్కరికి ప్రత్యేకమని,సేవా కార్యక్రమాలు నిర్వహించి పుట్టినరోజు ప్రత్యేకత చాటుకోవాలన్నారు. సుమారు 1000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన శ్రావణ్ కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,పెదగాని సోమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మదనపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ లు కందాడి అచ్చిరెడ్డి, సామ రామ్మూర్తి,కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మల్లేశం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
జయశంకర్ భూపాలపల్లి-ములుగు
సోమవారం డిసెంబర్ 16, 2024

షటిల్ బ్యాడ్మింటన్ ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్

కాటారం మండల కేంద్రం లోని సువిద్య పాఠశాలలో షటిల్ (బ్యాడ్మింటన్) టోర్నమెంట్ ప్రారంభోత్సవం జరిగింది. శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొని మాట్లాడుతూ మండల స్థాయి బ్యాడ్మింటన్ టోర్న మెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రులు, ప్రోత్సాహంతోనే క్రీడాకారులు పైకి ఎదుగుతారన్నారు. క్రీడలలో గెలుపు ఓట ములు సహజమన్నారు. క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. పోటీల్లో ఓటమి చెందినప్పటికి ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సువిద్య పాఠశాల కరస్పాండెంట్ కొట్టే శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు టీ-షర్ట్స్ అందజేత

నవతెలంగాణ-గణపురం

సీఎం కప్ -2024లో భాగంగా గణపురం మండల స్థాయి కబడ్డీ పోటీలో మంచి ప్రతిభ కనబరిచి గణపురానికి మొదటి బహుమతి అందించిన కబడ్డీ టీం ఆటగాళ్లకు అభినందిస్తూ వారికి మాజీ జెడ్పిటిసి మోటపోతుల శివ శకర్ గౌడ్ టీ షర్ట్స్ అందించారు. 16 నుండి 21 వరకు జరిగే జిల్లా స్థాయి పోటీలో పాల్గొని మన మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.



తొర్రూర్ మార్కెట్ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తిరుపతిరెడ్డిని చీకటి యపాలెం గ్రామానికి చెందిన తండా రవియాదవ్ సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తొర్రూర్ మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తున్న తిరుపతిరెడ్డి మరిన్నిపదవులు పొందాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన మెనూచార్ట్‌లు ప్రారంభం

డీఎస్సిడీడబ్ల్యూఓ లక్ష్మణ్‌నాయక్

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలోని ప్రభుత్వ ఎస్సి, ఎస్టీ బాలుర, బాలికల హాస్టల్స్‌లో కామన్ డైట్ మెనూ చార్ట్‌ను డిఎస్సి డబ్ల్యూఓ లక్ష్మణ్‌నాయక్ శనివారం ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో ప్రతి హాస్టల్‌ను పూలతో, తోరణాలతో అలం కరించడం పండుగ లాగా ఉందన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు, చీఫ్ గెస్ట్‌లు హాజరై హాస్టల్ పరిసరప్రాంతలు, పిల్లలు నివసించు గదులు, బాత్రూమ్‌లు, కిచెన్ గది, సోర్‌రూమ్ ఇలా అన్ని పరిశీలించారు. అనంతర పిల్లలతో మాట్లడి కొత్త మెనూ గురించి విషయాలు తెలిపారు. ములుగు ఎస్సీ బాయ్స్అండ్ గర్ల్స్ హాస్టల్, బాయ్స్ హాస్టల్ గోవిందరావుపేట హాస్టల్ సం దర్శించారు. పిల్లల తల్లిదండ్రులు కూడా పాల్గొని దిగ్విజయం చేశారు. వసతి గృహ సంక్షేమ అధికారి ఒదెమ్మ,తదితరులు పాల్గొన్నారు.



నెల్లికుదురు పోలిస్ స్టేషన్‌ను తనిఖీ

తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్

నవతెలంగాణ-నెల్లికుదురు



నెల్లికుదురు పోలిస్‌స్టేషన్‌ను ఆదివారం రాత్రి సందర్శించి తనిఖీ నిర్వహించినట్లు తొర్రూర్ డీఎస్పీ కె.క్రిష్ణ కిషోర్ తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిస రాలను పరిశీలించి సంబంధిత రికార్డులను పరిశీలించే కార్యక్రమం చేపట్టామ న్నారు. అనంతరం తొర్రూరు సిఐ జగదీష్‌తో కలిసి మాట్లాడుతూ నెల్లికుదురు పోలీస్ స్టేషన్ లో వివిధ రకాల కేసులపై ఆరా తీశామన్నారు. ఈ ప్రాంత పరిస్థితులపై పూర్తి సమాచారం తెలుసుకున్నామన్నారు. పోలీసులు చేస్తున్న కృషి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్సై రమేష్ బాబు విధులు వేస్తున్న నెల్లికుదురు పోలీస్ స్టేషన్ ఎంతో సంతృప్తికరంగా ఉందని అన్నారు. విధుల పట్ల ఎంతో జాగ్రత్తతో నెల్లికుదురు పోలీసులు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు సిఐ జగదీష్, స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు పోలీసులు ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్ మహాధర్నా జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కొత్తగూడ

రాష్ట్ర వ్యాప్తంగా 12వేల గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న 60 వేల మంది సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 17న హైదరాబాదులో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(టియుసిఐ అనుబంధం106) రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. మండల కేంద్రం లో జీపీ కార్మికులతో జరిగిన సమా వేశానికి హాజరై ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను విస్మరించిందని ఆరోపించారు. సంవత్సరకాలంగా ప్రజా పరిపాలన సాగించామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతినెల మొదటి తేదీన గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. పెరిగిన జనాభా దృష్టిలో పెట్టుకొని అదనపు సి బ్బందిని నియమించి పని భారాన్ని తగ్గించాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ప్రతి కార్మికుడికి పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ల్యాదల్ల రాజు, అశోక్,మిడతపల్లి రవి, మల్యాల బిక్షపతి,చిర్రబోయిన కుమారస్వామి, చిర్రబోయినరవి,సోల్లెటి కవితచింత యాకయ్య, చింత సంజీవ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏ వారసులకు శాశ్వత పరిష్కారం చూపాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అసెంబ్లీ సమావేశాల్లో నేడు ప్రవేశపెడుతున్న నూతన రెవెన్యూ చట్టంలో 61 సంవత్సరాల పై బడిన వీఆర్ఏల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి మిగిలిన 3797మంది వీఆర్ఏ వారసుల ను తిరిగి ఉద్యోగాలలో కి తీసుకోవాలని వీఆర్ఏ వారసుల జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్య క్షుడు చెన్నపురి హరీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మా ట్లాడారు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసులు 20555 ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వంలో 16 వేల మందిని వీఆర్ఏ వారసుల కు ఉద్యోగం కల్పించారని అన్నారు. మిగిలిన వారికి నేడు ప్రవేశపెట్టనున్న నూతన రెవెన్యూ చట్టంలో వీఆర్ఏ వారసుల నియామక పత్రాలు తక్షణమే అందించాలని పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసుల సంఘం ఏర్పడి తమ హక్కుల సాధనకై పలు విధాలుగా ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం పట్టించుకోలేదని, రేవంత్ రెడ్డి ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో వీఆర్ఏ వారసులకు న్యాయం చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

పేదలకు న్యాయం జరిగేదాకా పోరాడుతాం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-ఇనుగుర్తి



ప్రతి పేద కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరిచే వరకు పెదింటి కుటుంబాలకు న్యాయం జరిగేదాకా పోరాటం ఆగదని సీపీఐ (ఎం) టౌన్ అధ్యక్షుడు ఆవుల వెంకన్న అన్నారు. మండల కేంద్రంలోని 6, 7 వార్డులలో పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలలో లబ్ధిదారులను, అర్హులను ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. మండల కమిటీ సభ్యుడు కావలి నరసయ్య, టౌన్ కమిటీ సభ్యులు బండి సత్యం, ఆవుల ఉప్పలయ్య, మట్టపెల్లి అనిల్, తోట యాకమ్మ, ఆరేపల్లి రాజు, మట్టపెల్లి హరీష్,మల్లేపాక యకయ్య,ఎస్.కే అమీర్, తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులను తొలగించాలి :పీవైఎల్

నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో కల్తి వెంకన్న అధ్యక్షతన ఉమ్మడి మండలాల జనరల్ బాడీ నిర్మాణాలు నిర్వహించారు. అధ్యక్షులుగా ఈసం రామస్వామి, ప్రధాన కార్య దర్శి తాళ్లపల్లి ప్రభాకర్లు ఏకగ్రీవ ఎన్నిక చేశారు. అనంతరం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ప్లకార్డులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు చైతన్య మాట్లాడుతూ గ్రామాలలో చట్ట వ్యతిరేకంగా నడుపుతున్న బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని, గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల భారీ నుండి యువతను కాపాడాలని అన్నారు. గుట్కా అంబార్, పాన్ మసాలాలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, గట్టి సురేందర్, యాదగిరి యుగంధర్, పసునూరి రాజమల్లు, మద్దెల వెంకటేష్, కాసర్ల నాగేష్, గట్టి సతీష్,గణేష్, ఐలబోయిన నరేష్,తదితరులు పాల్గొన్నారు.

బిఐపీలో చేరి రాజ్యాధికారాన్ని సాధించాలి

రాష్ట్ర అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్

నవతెలంగాణ- మరిపెడ

బిఐపీలో చేరి రాజ్యాధికారాన్ని సాధించాలని రాష్ట్ర అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్ కోరారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా మరి పెడ మండల కేంద్రంలో బ్లూ ఇండియా పార్టీ డోర్నకల్ నియోజకవర్గం ఇంచార్జ్ బానోతు లింగన్న ఆధ్వర్యంలో నిర్వహించిన డోర్నకల్ నియోజక వర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జనాభాలో 85 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు వార్డు స్థాయి నుండి పార్లమెంటు వరకు అధికారం అందడం లేదని అన్నారు. 15శాతం ఉన్న ఉన్నత వర్గాలే అధి కారాన్ని అనుభవిస్తున్నారని అన్నారు. జనాభా దామాషా ప్రకారం అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడానికి బ్లూ ఇండియా పార్టీ స్థాపించడం జరి గిందని అన్నారు. రాజ్యాంగం ప్రకారం సమాన విద్యా వైద్యం న్యాయం ఒంటి సేవలను కల్పించాల్సి ఉన్న ప్రజాప్రతినిధులు తమ స్వలాభం కోసం నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ఉన్న జాతీయ పార్టీలలో అధిక సంఖ్యలో బహుజనులు ఉన్న అగ్రవర్ణాల అధికారం కోసమే పని చేస్తు న్నారని అన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం ప్రజా ప్రతినిధులుగా అధికారం దక్కినప్పుడే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈవీఎంలను రద్దు చేయాలని రైతు వ్యతిరేక చట్టాలను అగ్నిపర్ పథకం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయస్థాయిలో పార్టీని విస్తరించి క్రియాశీలక రాజకీయాలలో భాగస్వామ్యం అవుతామని అన్నారు. సామాజిక న్యాయం సమాన హక్కులు అవకాశాలు వివక్ష నిర్మూలించడం తమ పార్టీ విజన్ అని చెప్పారు. అట్టడుగు వర్గాలు సమానత్వం కోసం బ్లూ ఇండియా పార్టీలో చేరి పాలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్,ఉపాధ్యక్షుడు షేక్ అమీనుద్దీన్,జనరల్ సెక్రటరీ భూపాల్ కమ్మేట,కోఆర్డినేటర్ సెంథిల్ కుమార్,నగేష్ భూషణ్,అధికార ప్రతినిధి మధు భుంపల్లి,కార్యదర్శులు బానోతు లింగన్న,విట్టల్ రాథోడ్,శ్రీలత,విద్యార్థి విభాగ అధ్యక్షులు అభిషేక్,బాలు నాయక్, హరిత, తదితరులు పాల్గొన్నారు.